Reg. No. M. 2590 June 1931.

# ఆనందబోధిని



# విషయసూచిక

పుట.


| | |
|---|---|
| రవీంద్రుని సందేశము—(సంపాదకీయము) ... ... | ౧ |
| మిర్చి-మసాలా—(ప్రపంచవీక్షణ) ... ... | ౨ |
| న్యాయము పేరజరిగే సామాజికాన్యాయాలు ౧—(చిత్రములు) ... | ౭ |
| సమయంచిక్కింది—(హాస్యచిత్రము) ... ... | ౮ |
| చంద్రకాంత—(గృహదీపిక) ... ... | ౯ |
| ప్రేమబలి—(కథ) ... ... ... | ౧౦ |
| కలలో కత్తినాటు—(కథ) ... ... ... | ౧౫ |
| ప్రేమ - వివాహసమస్య—(ఒక యువతి డైరీక గ్రంథభాగము) ... | ౧౭ |
| జాతీయగీతము ... ... ... | ౨౪ |
| నవ్వుపువ్వులు—(హాస్యము) ... ... ... | ౨౫ |
| ప్రకృతిగీతము—(బాలగీతలు) ... ... ... | ౨౬ |
| బద్ధాంజలి—(పద్యము) ... ... ... | ౨౭ |
| నంగనాచి—(పూర్వకథ) ... ... ... | ౩౧ |
| దేవదాసీల అభివృద్ధి ఛాందసులకు కంటగింపు—(సామాజిక చిత్రము) ... | ౩౯ |
| న్యాయము పేర జరిగే సామాజికాన్యాయాలు ౨—(సామాజిక చిత్రము) | ౪౦ |


చందాదారులకు:—ఉత్తరములు వ్రాయు చందాదారులు పత్రిక రేపరుమీదనుండు తమనంబరును వ్రాయవలయును.

మానేజరు.


పొడసంహారి.



ఇది శరీరమునయిరుకైన ప్రదేశములగు చంక, గజ్జలు, నడుము, వస్త్రముకట్టెడు నడుముచుట్టును పొత్తికడుపు మొదలగు చోటలలో కొంచెకొంచెముగలిగి దినదినము అధికముగాఅల్లి వ్యాపించి యెడతెగని మిక్కుటమగు తీటనుకలిగించి నిద్రభంగముచేసి ఇట్లనేక కష్టములను కలుగచేయు సాధారణ మేహపొడ, మేహశారికపొడ తీటకురుపులు, మొదలగు యితరచర్మరోగములను ఖండించి మనస్సును రమింపచేయతగినదియును 3 దినములలో పైచెప్పినవ్యాధులను నివర్తి చేయదగినది. ఒక అవున్సు 0-4-0

పండ్లపొడి.



ఈ చూర్ణములో కొంత యెత్తుకొని ఉదయములో పండ్లశుద్ధి చేయుచు వచ్చిన దిగువ చెప్పిన వ్యాధులను స్వస్థపరచును. నోటి దుర్వాసనను పోగొట్టి, పండ్లనుండి నెత్తురువచ్చుట, చీమువచ్చుట మొదలగు వాటిని నిలిపి యిగురువాచుటను స్వస్థపరచి పండ్లు జిలజిలమనుట మొదలగు సుఖజన్నివలనగలుగు సకలవిధ దంతరోగములు యావత్తున్ను ఆశ్చర్యముగ ఖండించి పండ్లకు బహుబలమునుగలుగ జేయును. ఒకటి పంపుటకు వీలుపడదు. 1 డబ్బి 0-2-0. 12 డబ్బిలు 1-4-0 6 డబ్బిలు 0-10-0

ధనలక్ష్మీ కంపెని, నెం. 6 వెంకటేశ మొదలివీధి, సౌకార్ పేట్, మద్రాసు.

శ్రీ

# ఆనందబోధిని

సర్వవిషయముల చర్చజేయు మాసపత్రిక.

వినదగు నెవ్వరు చెప్పిన వినినంతనె వేగపడక వివరింపదగున్ ।
కని కల్ల నిజము దెలిసిన మనుజుడెపో నీతిపరుడు ॥

సంపుటము ౨ } ౧౯౩౧-వ సం॥ జూన్ ౧-వ తేది, మదరాసు. { సంచిక ౧

## రవీంద్రుని సందేశము.

జగత్కవి రవీంద్రనాథఠాకూరు—ప్రపంచమందనేకప్రదేశములందు జరుపబడియుండిన తన 70-వ జన్మదినోత్ససందర్భమున ప్రపంచమునకు అందునను ముఖ్యముగ భారతదేశమున అందజేసియుండిన సందేశమెంతయు గమనార్హమై యున్నది. భారతీయులు కబుర్లు చెప్పుటతోడను, చరఖాసంఘము కోరియుండిన కొన్నివందల గజముల నూలును వడకుటతోడను సంతృప్తినందు చెంతమాత్రమును దేశోన్నతికి తోడుపడజాలదని నిర్మొఘమాటముగ వెలిబలికి యున్నాడు. భారతదేశమందలి మతములన్నియు ఒక్కటియేయనియు, ప్రజలందరును సోదర సోదరీమణులనియు, భారతీయ లోక మహత్తరజాతియనియు ప్రపంచమునకు చాటుటకుగాను ''వందే భారతమని'' దినమును ప్రారంభించి ''వందేభారత''మని దినమునంతమొందింపవలెనని హెచ్చరించి యున్నాడు. కబుర్లుగాదు కార్యమునే భారతదేశము వాంఛించుననని ప్రతివ్యక్తికిని బోధించియున్నాడు. అంతర్జాతీయ స్వాంతమును గలిగియుండిన యీ మహాకవి సరియగు సమయమున ప్రజలకును యితర ప్రభుత్వములకును హెచ్చరిక గావించుటతో భారతదేశమున కత్యుత్తమ సేవజేయుచున్నాడు. భారతీయులారా! జయ్ రవీంద్రకవిచంద్రమా! అని ఒక్కమారు జయజయధ్వానములనొనరింపుడు.

# మిర్చి-మసాలా—

ప్రపంచవీక్షణ.

స్త్రీపురుషుల కొకేనైతికాదర్శము:—ప్రపంచమందన్ని మతములును అదేమి కారణముచేతనోగాని స్త్రీ పురుషులకు ఒకే విషయమున వేరువేరు ఆదర్శముల నిడియున్నవి. వాటిని పురుషులు తరతరములనుండియు తమ కెక్కువ అవకాశములను కలిగించునవిగ జేసి కాపాడుచు వచ్చిరి. స్త్రీలను యినుప శాసనములచే అణచిపెట్టి పురుషులు అన్యాయములను న్యాయముగ చలామణీ చేయ సాహసించిరి. కాని యిటీవలనే స్త్రీ లీ యన్యాయమును లోకమునకు వెలిబలికి వాటి నావలకు త్రోసివేయ ప్రయత్నించుచుండుట యెంతయు ముదావహము. మే మాసము మొదటి వారములో కలకత్తా నగరములో జరిగియుండిన వంగరాష్ట్రీయ మహిళా మహాసభయందు గావింపబడిన తీర్మానములు స్త్రీల నిశ్చితాభిప్రాయమును వెలిగ్రక్కుచున్నవి. నైతిక వర్తనవిషయమున స్త్రీలకొక నియమమును పురుషులకొక నియమమును ఉండరాదని స్త్రీలు పట్టుబట్టుటలో న్యాయమెంతేని గలదు. ప్రస్తుతము పురుషులలో కొందరు నైతికముగ యెంత వెనుకబడియున్నను విడచుచు స్త్రీలు ప్రమాదవశమున ఒక్కమారు మార్గమును తప్పిన యింక నట్టి స్త్రీలను కష్ట సముద్రముల ద్రోయుచున్నారు. ఇట్టి విషయములందు స్త్రీలు పట్టుబట్టి పనిచేయవలయును. స్త్రీల నైతిక వర్తనమును పురుషులెట్లు వాంఛింతురో పురుషుల నైతికవర్తనమును స్త్రీలుకూడ అట్టులే వాంఛింపవచ్చును.

లాంకషైరు రంకెలు:—ఒక దేశముతో వ్యాపారము పోవుచున్నదనిన యింకొక దేశముతో వాణిజ్యసంబంధమును బెట్టుకొనుటకు ప్రయత్నింపవలయును గాని "మీ వ్యాపారము మాకు హితవులేద"ని ప్రత్యక్షముగ చెప్పెడి ఒక దేశము యెడ క్రోధము వహించి కను లెఱ్ఱజేసి పిడికిళ్లు బిగించి "మీతోనే వ్యాపారము చేసెద"మని గంతులువేయు టేమిన్యాయము? ఏవిధముననైనను లాంకషైరు భారతదేశముచే తన వస్త్రములను కొనిపింపవలయునని పట్టుబట్టుచున్నది. కాని భారత దేశమందలి మిల్లుల గుడ్డల నెవ్వరు కొనువారు అను విషయమై లాంక

పైరు ఆలోచించకుండు టెంతమాత్రమును న్యాయముగ లేదు. కాంగ్రెస్‌మహాసభ బ్రిటిషు వస్తువులయెడ నిడిన ఆంక్షను తొలగించినప్పటికిని భారతీయులు బ్రిటిషు వస్తువులు కొనకుండిన దానికెవరేమి చేయగలరు? భారతీయులు భారతీయ పరిశ్రమలనే యభివృద్ధిచేయదలపడియున్న కారణమున భారతీయ సామగ్రినే అమ్ముచున్నారు; కొనుచున్నారు. "స్వదేశము, స్వదేశ పరిశ్రమలు" అనుమాటలతో భారత తీరములు మారుమ్రోగుచున్న యీ సమయమున లాంకషైరు రంకెలు వేయుటలో లాభము లేదు.

<u>ప్రత్యేకాంధ్రరాష్ట్రము:</u>—ఆంధ్రుల కొకరాష్ట్రముండిన నేగాని ఆంధ్రుల వ్యక్తిత్వము ఆంధ్రులఖ్యాతి దిశాంతములవరకు నేగదను విషయము సర్వజన విదితము. ఆంధ్రరాష్ట్రమునకై ఆందోళన చేయవలసిన సరియగు సమయమిదియె. రానున్న రౌండ్ టేబిల్ సమావేశసమయమున ప్రత్యేకాంధ్రరాష్ట్ర సమస్యగురించి కదలింతునని గాంధీమహాత్ముడు ఆంధ్ర నాయకులకు మాటయిచ్చి ఆవిషయమై తన దైనిక గ్రంథమందు వ్రాసికొని యున్నట్లు తెలియుచున్నది. ఇందులకు తోడు ముందుగనే ప్రతి యాంధ్రుడును రాష్ట్రమును సంపాదించు విషయమున కొంతకృషి యొనరింపవలసి యున్నది. కర్ణాటులు, ఓఢ్రులు ప్రత్యేక రాష్ట్రములకై తీవ్రముగ ప్రయత్నించుచున్నసమయమున ఆంధ్రు లిటులుండుట పాడిగాదు. కనుక ప్రతిగ్రామమందును సభలు సాగించి ప్రత్యేకాంధ్రరాష్ట్ర తీర్మానములను గావించి తీవ్రమగు ఆందోళనము గావింపవలసినదిగ ఆంధ్రసోదర సోదరీమణులకు హెచ్చరించుచున్నారము.

<u>పాశ్చాత్య విద్యావ్యామోహము:</u>—నేడు దేశమం దేప్రాంతముల జూచినను విశ్వకళా పరిషత్తులు విరివిగ బయలుదేరుచున్నవి. అట్టియెదనున కూడ యింకను విశ్వవిద్యాలయములు కావలయునను కోర్కెలు వినవచ్చుచున్నవేగాని తగ్గుట లేదు. భారతదేశమున యిన్ని విశ్వవిద్యాలయము లున్నవనిన యితర దేశీయు లిదియంతయు నభివృద్ధిగ పరిగణింపవచ్చును కాని భారతదేశమునకీ విశ్వకళాపరిషత్తు లెవ్విధమున మేలు చేకూరజేయుచున్నవి? ప్రతివత్సరమును వేలకొలది యువకులు డిగ్రీలతో కళాశాలలనుండి బయటబడుచున్నారు. అట్టివారిలో యే నూటికైదుమందియో ఉద్యోగముల నందగలుగుచున్నారు. మిగతవారంద

రును ఉద్యోగములకై తిరిగి తిరిగి యెందును అవకాశములు గానక కడకు వేసరి దుఃఖజీవితములను గడపుచున్నారు. విద్యలనందిన యువకులు ఉద్యోగములకై చూచుటకన్న యితరవృత్తులందు ప్రవేశింపవలయునని చెప్పవచ్చును. వృత్తులను ప్రారంభించుటకు తగిన ధనముమాత్రము లేదు. అట్టియెడనున ఉద్యోగములకై యువకు లల్లాడుటకన్న వేరేమియు లేదు. ఇటీవలనే కలకత్తా విశ్వవిద్యాలయమందుత్తీర్ణులైన యిరువురు యువకులు నిరుద్యోగ సమస్యయందుండి —ఆత్మగౌరవమును గోలుపోయి కార్యాలయ ద్వారములకడ సలాములు చేయుట వలన లాభము లేదని యెరింగి—కాయకష్టమువలన ఆత్మగౌరవము కాపాడుకొనుచు జీవనోపాధి నొనరించు ''ఉత్తమమని యెంచి రిక్షాలాగువృత్తికి దిగియుండిరని ''మాడరన్ రివ్యూ''లో ప్రచురింపబడియున్నది. దీనినిబట్టి ప్రస్తుతపు విశ్వవిద్యాలయపు విద్య యేవిధమున యువకుల నధోగతిపాలు గావించుచున్నదో గ్రహింపనగును.

భారతదేశమందలి విశ్వకళాపరిషత్తులందు ఉత్సాహవంతులగు యువకులు మహాత్ముడు నుడివినటులు గుమాస్తాలుగ గావింపబడుచున్నారు. ఇట్టివిద్యవలన భారతదేశమున కేమిమేలు చేకూరగలదు? కాన మన విశ్వకళాపరిషత్తులందలి విద్యావిధానము మార్పు గావింపబడవలయును. అందులకు ప్రభుత్వ మొకయంతట నంగీకరింపదు కాని ప్రస్తుత కార్యక్రమము యెటులైనను మార్పింపబడవలయును. ప్రస్తుత విద్యావిధాన స్థానమున యుపయుక్త కార్యక్రమము ప్రవేశపెట్టబడిననేగాని తమ బిడ్డలను కళాశాలల కంపమని తలిదండ్రులు పట్టుబట్టవలయును. అప్పటికికూడ ప్రభుత్వ మంగీకరింపనిచో జాతీయ విద్యాలయముల నెలకొల్పి భారతీయులకుపకరించు విద్యలను యువతీయువకులకు గరుపవలయును.

'స్వదేశీ'' వర్తకులమోసము:—స్వదేశవస్త్రములను విక్రయించెదమని పెద్దపెద్ద ప్రకటన బల్లలను కరపత్రములను వెలువరించుటతో ప్రజల నాకర్షించు కొందరు స్వదేశీ వస్త్రముల దుకాణదారులు, నేతి బీరకాయ వాటముగ వర్తించుచుండుట శోచనీయము. పేరునకు స్వదేశీ వస్త్రాలయములే గాని లోన అమ్మునదంతయు విదేశీ వస్త్ర సంచయమేయని తెలియుచున్నది. ప్రజలను, పికెటర్లను నమ్మించుటకై ముందుగ కొన్ని స్వదేశీ వస్త్రములను ఖద్దరు గుడ్డలనుంచి ప్రజలను

రావించి వారలకు విదేశవస్త్రముల నంటగట్టి పంపుటకన్న హైన్య మింకొకటి లేదు. గాంధీమహాత్ముని యిటీవలి ప్రకటన లాటంకముగ నుండుటవలన గాని లేకున్న యిట్టిమోసము సేయు వర్తకులయాట లెప్పుడో నిలచియుండెడి వన్న విషయమును వీరు గురుతించి సక్రమవర్తనమును ప్రదర్శింపవలయును. అటులు చేయకుండినచో పికెటింగు తీవ్రమగుటయు అనవసరముగ అపారమగు నష్టమువారికి వాటిల్లుటయు జరుగగలదు. ఈయంశములను గుర్తెరిగి యింకనేనియు యిట్టి వర్తకులు ప్రజలను కాంగ్రెసును వంచింపకుండ వర్తించి తమ గౌరవమును నిలువబెట్టుకొందు రని యెదరుగాక.

<u>రాజకీయ ఖైదీల విడుదల:</u>—గాంధి ఇర్విన్ ఒడంబడిక ననుసరించి విడువబడవలసిన రాజకీయ ఖైదీలందరును వెంటనే విడువబడవలసి యున్నను యింకను కొంతమంది రాజకీయ ఖైదీలు విడువబడకుండనే యున్నారని వినుటకెంతయు సంతాపకరముగ నున్నది. నేటికింకను 1095 మంది, రాజకీయ ఖైదీలు జయిళ్లయందవస్థల ననుభవించుచున్నారని కాంగ్రెసునియంత శ్రీయుత కె. ఎఫ్. నారీమన్ గారు తెలిపి యున్నారు. సంధి షరతులను పాటించుటలో దేశీయ మహాజనసభ వారెక్కువ శ్రద్ధ వహించుచున్న సమయమున ప్రభుత్వమేల యీరీతిని షరతులకు విరుద్ధముగ వర్తించెదరో బోధ యగుటలేదు. ఇట్టి కార్యములవలన ప్రజల హృదయముల యందు కొంత అశాంతి ప్రబలునేమో యను భయము మాకు కలుగుచున్నది. ఇట్టి దేమియు జరుగకుండుటకుగాను ప్రభుత్వము న్యాయైకవర్తనమును ప్రదర్శించును గాత.

<u>బ్రిటిషు జబర్దస్తీ:</u>—ఏదేశమువారి కాదేశమందలి వ్యాపారము అందుబాటులో నుండవలయును. ఒక దేశమువారు యింకొక దేశమున కేగి తీరములును, వ్యాపార హక్కులు కావలయునని అల్లకల్లోలము చేయుచుండుట యేటిన్యాయమో మాకవగాహన యగుటలేదు. చీనాదేశమందలి కొన్ని వర్తకనగరములు యింతవరకును సంధి షరతుల ననుసరించి తమ హస్తముల యందున్న కతన యింకముందు కూడ తమ కట్టి యవకాశములే యుండవలయునని బ్రిటిషువారు వాదించుచుండుట న్యాయదూరమగు విషయము. వర్తకము మీదనే దేశాభ్యుదయ మంతయు నాధారపడి యున్నదని గమనించిన చీనాదేశీయులీవిషయమున కెంత


మాత్రమును అంగీకరించుటలేదు. అందువలన ముందు కొంత కలవరము సాగ గలదని తమలో తామె దిగులొందిబ్రిటిషువారు యుద్ధ నౌకలను చీనాతీరములకు పంపుచున్నటులు తెలియుచున్నది. ఈ సందర్భమున బ్రిటిషు వర్తనమును ప్రపంచశాంతి నాశించు యే దేశముగాని అంగీకరింప జాలదు.

పతాకోత్సవము—హిందూచిహ్నములు:—ఈ మధ్య జరుపబడుచుండిన పతాకోత్సవ సమయములందు భారతమాత పూజ లొనరించుట మామూలయినది. మానసిక పూజ లొనరింపవలసిన సమయమున కూడ యీరీతిని పూజ చేయ వలసినదిగ నాయకులే దారిచూపుటవలన అయారాధన యందలి రాజకీయత్వ మెంత యంతరిం... గ్రహింపవలసి యున్నది. ఆపూజా సమయముల యందు పౌరోహిత బ్రాహ్మణుని తీసికొని వచ్చి హిందూ విధానముల ననుసరించి పత్రి, పుష్పము, ఫలములతో పూజలు జరుపబడుటయు ఖద్దరు వస్త్రము నేనియు ధరింపని పౌరోహిత బ్రాహ్మణునిచేత మంత్రములను చదివించుటవలనను ఆసమ యమున కానుపించవలసిన భారతీయత్వమునకు బదులు హిందూత్వమే యెక్కు వగాకానగుచున్నది. ఇట్టి పద్ధతివలన ప్రజలయం దనేక యపోహ లుదయించు చున్నవి. గాని యీ యంశమును గమనించి నాయకులింక ముందిట్టి సమావేశ ములందు ఐక్యభారత హృదయము ప్రదర్శింపబడులాగున చేయుదురుగాక యని కోరుచున్నారము.

# న్యాయముపేర జరిగే సామాజికాన్యాయాలు. ౧




ముప్పది వత్సరముల ఆయన మరణించాడు. ఆతన్ని అంత్యక్రియలకు తీసుకువెళ్లడము ఒక ప్రక్క, ఆమెను వితంతువును చెయ్యడము యింకొక ప్రక్క జరిగింది.



కాని, నలుబది వత్సరముల ఆమె మరణించింది. ఆమెను దహనానికి తీసుకువెళ్లారు సంఘీయులు. అయన అదేసమయాన్ని యింకొక యువతిని పెండ్లాడి ఆమెతో సరస సల్లాపాలాడుతూ వున్నాడు.

స్త్రీలకొక న్యాయమును పురుషులకొక న్యాయము అని ఛాందసులు చెపుతారు!



# సమయం చిక్కింది!

తండ్రి గాంధీమహాత్ముని చిత్రపటము తెచ్చి యెత్తు గోడ మీద కొట్టడానికని నిచ్చెనలేని కారణంచేత పెట్టె, పెట్టెమీద బల్ల, పీపా, కిరసనాయిలు డబ్బా, యెక్కించి నిలచి పటం కొడుతూవున్నాడు. పండక్కి బట్టలు కుట్టించమని బాలుడు యెన్నిమార్లు అడిగినా యిదివరకు తండ్రి యిప్పుడు కాదంటూవచ్చాడు. ఇదే సమయం అని బాలుడు తలచాడు.

---

బాలుడు:—నాన్నగారూ, నాకు పండక్కు బట్టలు కుట్టిస్తారా కుట్టించరా? యిప్పుడు చెప్పండి!

# చంద్రకాంత—

గృహదీపిక.

డాక్టర్. ఎస్. శేషగిరిరావు ఎల్. ఐ. ఎం.

సూర్యాస్తమ సమయమున గృహోద్యాన వనసందర్శన మొనరించునంతనే కలకలలాడు ఉత్సాహవదనములతో ఆంధ్రులకు స్వాగత మొసంగునవి చంద్రకాంత పుష్పములు. అస్తమసూర్యుని లేతకాంతులలో అతిసుకుమారములగు నాచిన్ని పుష్పములు బాలికల కానంద మొసంగుచుండును. మల్లిపుష్పముల యనంతరము బాలికల యభిమానమును జూరగొన్న పుష్పములు చంద్రకాంతలే యనుట అతిశయోక్తి కాజాలదు.

చంద్రకాంత లేక సంధ్యమల్లె భారతదేశమందును పడమర ఇండీస్ నందును యెక్కువగ గలవు. చంద్రకాంత మొక్కగనుండి పెక్కుగునుపులు గలిగియుండును. దీనివేళ్లు అందునను ప్రధాన మూలము దుంపవలె నుండును. ఈ మొక్కకును, దుంపకును ఒక విధమయిన కొద్దివాసన గలదు. ఒక మొక్క మూడువత్సరముల వరకును జీవింపగలదు.

చంద్రకాంత పుష్పములలో ఎరుపు, తెలుపు, పసుపు, వర్ణములుగల పుష్పములును, తెలుపు ఎరుపురంగులుగలట్టియు, పసుపు యెరుపు వర్ణములు గలట్టిపుష్పములును గలవు. ఈచంద్రకాంత పుష్పములకు లేత పరిమళముకూడ కలదు.

చంద్రకాంత బాలికల ప్రేమంపు పూలమొక్కయేయైనను ఆమొక్క గృహమందలి యందరికిని ఉపయోగించుచున్నది. చంద్రకాంత యాకులకు ఆముదము చరిమివెచ్చజేసి గడ్డలమీద వేసి కట్టిన త్వరగా పగిలి నయమగును. ఆకులను ముద్దగనూరి బాధాకరమగు గడ్డలపైన వేసి కట్టుచువచ్చిన కురుపు త్వరలో ముదిరి మొనతేరి బ్రద్దలు కాగలదు. మంచి ఆకులరసము శరీరమునకు పట్టించినచో చల్లదనమునిచ్చును. వడపొక్కులను చమటకాయలను పోగొట్టును. కాలిన బొబ్బలు గాయములను కూడ మాన్పగల శక్తి యీస్వరసమునకు గలదు.

ఎండిన చంద్రకాంత దుంపకు బలమునిచ్చు శక్తిగలదు. ఈదుంప చూర్ణమును సుగంధద్రవ్యములతో నేతిలోవేసి వేయించి పాలలో కలిపి పౌష్టికముగ నొసగబడుచున్నది. అందువలన దేహమునకు బలము ఒనగూడగలదు. చంద్రకాంత దుంపను నీట నరగదీసి రాపుడు పుండ్లకు పట్టించిన పుండ్లుమానును. దుంపనునూరి ఆముదముతో వెచ్చజేసి కట్టినచో గడ్డ పగులును, లేక హరించును. చంద్రకాంత దుంపపిండి ఉడికించి ఆముదములోజేర్చి రాచపుండ్లకు కట్టెదరు.

పచ్చిదుంప రసము చక్కెరతో నుపయోగించిన పూయమేహము (గనేరియా) నయమగును. ఏరంగు మేహమునకు ఆరంగు పూలుపూయు చంద్రకాంతదుంప నుపయోగించిన మంచిది. ఇందులకు దుంపలు, కాడలు, ఆకులుకూడ ఉపయోగింపవచ్చును.

Jalap pouder అను మందు విరేచనములకని బజారులో నిచ్చుచుందురు. ఆమందులోన గల గుణము చంద్రకాంత దుంపయందు కలదు గాన సాధారణమగు మలబద్ధమున్న సమయమున నిది విరేచనకారిగ పని చేయగలదు.

చంద్రకాంత గింజలను వర్తకులు మిరియములలో కలిపి అమ్ముచుందురు.

[రజితభస్మ మొనరించుటలో నీ చంద్రకాంత దుంప రస ముపయోగింపబడునని వినికిడి; ఆవిధా నమెవ్వరేని పత్రికా ముఖమున తెలిపిన సంతసింతును.]

# ప్రేమబలి —

(శ్రీ). పి. అన్నాజీ శర్మ.

ఆరేళ్లకు తరువాత ఆనాడు తిరిగి మా సుగుణాల్ని నే కన్నుల పండువుగా కనుగొన్నా. అప్పటికంటే చాలా చిక్కిపోయింది. అసలే బలహీనం మనిషి. పోషణ సౌకర్యం సరిగా వినియోగించుకోకపోవడం చేతా, నే దేశంలో లేననే చింతా, పైగా అందరికన్నా మిన్నగా చదివి పైకొద్దామనే తలంపుచేత నిరంతరం పఠిస్తూండడం యివి కారణాలు ఆమె బలహీనతకు. అసలు సున్నితం మనిషి చిన్నప్పట్నుంచీ ఒక ఉగాదికి తమాషాగా తన మీదేదో పద్యం రాశానని మూడురోజు లన్నం నీళ్లు దరికి రానీలా. ఎంతో నాజూకు మనిషి ఎప్పుడో తల్లి తనకు ముక్కుపుడక పెడతానందని ఆరునెల్లపాటు ఆమెతో సహాయనిరాకరణం సాగించింది.

ఆమె మనిషి సన్నం. ఆమెకంఠం సన్నం. పాట విసిరిందంటే త్రిలోకాల్నీ ఏకకాలాన్ని ఉచ్చులో పడేశి లాగేశేది. ఆమె భావాలు విశాలం, ఆమె నేత్రాలు విశాలం. ఆమె చురుకైనది, ఆమె బుద్ధి చురుకైనది. కాగుతూన్న పాలైనా కాగి చల్లారిన పాలకన్నా అతిశాంతం నిదానం కద్దు.

కొత్తమనిషిని 'స్టడీ' చెయ్యడంలో తనకు మించినచెయ్యి లేదనేది. నిజంగా అందుకు ఎన్నో నిదర్శనాలు చూపించింది.

ఎల్లాంటి సమస్యలైనా యిట్టే పూరించేది. ఎట్లాంటి 'పజిల్' అయినా యిట్టే పగులగొట్టేది. పేకాట్లో నెగ్గేదీ, పచ్చీసులో గెల్చేదీ, చదరంగంలో ముందాట కట్టించేదీ ఎవరంటే మా సుగుణాలే.

ఇల్లా ఆమెతో ఐదారేళ్లుండేటప్పటికి మా యిద్దరికే బలవత్తరమైన వియోగం తటస్థించింది. వీడలేక వీడలేక బొంబాయి ఓడరేవువరకూ వచ్చి నన్ను నడిసముద్రంవరకు సాగనంపి పోయిననాటి దృశ్యం యికా కళ్లకు కట్టినట్లుంది.

నన్ను వీడాకతను చాలా దుర్భర పరిస్థితులకు లోనై కొన్నాళ్లు వాళ్ల వాళ్లతో సత్యాగ్రహంచేసి తుదకు యింట్లోంచి లేచి వొచ్చేద్దామా అన్నంతవరకు వచ్చి తుదకెల్లాగో తప్పనిసరిగా వొప్పుకునుండి పోయిందిట. వాళ్లన్నగారు తనను తన స్వతంత్ర భావాల్ని ప్రశంసించి పైకి తెచ్చి ఫలింప జేస్తాడని విశ్వసించిందట కాని తండ్రిభయం వల్లా ధనతృష్ణచేత అతడూ చెల్లెల్ని నిరుత్సాహపరిచాడట. సంగతు లీలాగున్నవని నాకు రాసి హృదయభారం తీర్చుకొందామన్నా నా చిరునామానైనా చిక్కనిచ్చేవాడు గాదుట.

ప్రతియేడూ కాంగ్రెస్‌లకు ఆంధ్రసభలకు బ్రహ్మోత్సవాలకు జ్యూబిలీలకు తను హాజరై నా కొరకు తెగవిదికేదట. నిరంతరం పత్రికల్లో 'స్వదేశీ' 'విదేశీ' వార్తలూ రాకపోకలు 'విశేషాలూ' 'వృత్తాంతాలూ' కలిపి వెదికేదిట. ఎంత కాలానికీ నావృత్తాంతం తనకు తెలియకపోవడం చేత మిక్కిలి విచారించి తన ఉన్నత భావాల్ని నా సహాయంవల్ల పైకి వొస్తాయనుకొన్న తన ఆశ నిరాశకాగా తన లక్ష్యాలకి నచ్చిన యింకో మహద్వ్యక్తి కొరకన్వేషించుకోడం దోషం కాదనుకొందిట. ఏ తన్మహాకార్యంలో తనుండగా, లోకం తన్ను సహించిందికాదనీ, అనేక రీతుల విమర్శించి బాధించిందనీ అయినప్పటికీ తనవన్నీ ఎక్కువ ఓర్మితో సహించి ప్రతి వాళ్లతో

ఎంతో మంచితనంగా ప్రవర్తించే దాన్నని చెప్పింది. ఇంతలో అన్నగారు యింకా తన్ని వంచించటానికని అప్పుడే యింగ్లాండునుంచి దిగి వచ్చిన ఓ అయ్యను బలవంతాన్ని వివాహం చేశాట్ట. వివాహం గూడా అసమ్మతిమీద జరిగి పోవడాని కవకాశా లుంటవా అన్నా, చిన్న తనంగా. ఈమాట ఎంతో భారంగా తోచి క్రుంగి పోయింది సుగుణాలు.

ఇంకా కార్యం మాత్రం కానీలేదంది. ఇందుకు తానెంతో బుద్ధిసూక్ష్మత లుపయోగించీ ఎత్తు లెత్తానంది. మేరీస్టోప్సు అనుభవాలూ అవీ బాగా చదివిన మనిషి అవడంచేత ఎన్నిసార్లో డాక్టరు దగ్గరకు తన్ని లాగడానికి ప్రయత్నించాడా మహానుభావుడు, సాగనీలేదంది. ఏం, ఎంచేత? అన్నాను. లజ్జాభరమైన దుఃఖంతో కుమారిల్లి పోయింది మాసుగుణాలు.

ఐదేళ్ల మహావృత్తాంతం ఐదునిమిషాల్లో యింతటూకీగా చేప్పేసి మరేంసెలవని తామర తూళ్లలాంటి తన బాహువులతో నా చేతులు పట్టుకుంది. పట్టు తప్పించుకొని పకాలున పైకి నవ్వాను. ఆపుకోలేని దుఃఖభాండం బ్రద్దలై పైకి ఏడ్చింది మాసుగుణాలు.

ఆమెతో ఒక చెలికత్తె వచ్చింది. ఆమెమాకు చిరపరిచితురాలు. చిన్నప్పట్నుంచీ మాప్రణయం ఆమెకు తెలుసు. మర్నాడు యీ వేళకే యిక్కడే ముగ్గురం హాజరు కౌదాము. యీ వేళకు పొద్దుపోయింది అని లాక్కెళ్లింది.

ఐదేళ్లు అమెరికాలో నుండి పరీక్షలలో దిగ్విజయమంది వచ్చానని నా మిత్రమండలి వారు ఓ డిన్నర్ పార్టీ ఏర్పాటు చేశామని వార్తపంపారు. ఊళ్లో అందరి మిత్రుల మాటా ఎల్లావున్నా నా రెండు నేత్రాలు నా రెండుభుజాలు అనుకొన్న నా గోపీ, నా విశ్వం నేవచ్చానసే వార్త వినగానే వచ్చి చూస్తారనుకొన్నా. ఆరాత్రిరాలా, మర్నాడు ఉదయంరాలా, నే వచ్చిన సంగతి యెరుగరేమోనని చీటీరాసి పంపాను. గోపి యింట్లో లేడని విశ్వాన్ని లాక్కొచ్చాడు బోయ్. విశ్వం అమాంతంగా ఎగిరి నన్ను కావిలించుకొని పైకెత్తి దింపాడు. చాలా విశ్వాసపాత్రుడు. అతనికీ నాకూ జీవికాజీవి. పని వచ్చిందంటే పంచప్రాణాలు పెట్టి పని చేస్తాడు. స్ఫురద్రూపి, మహాబలిష్టి. విశ్వంతో మళ్లీ కాఫీతాగి 'పిచ్చాపాటీ' మాట్లాడుకుంటూ కూర్చున్నాం చెరో సిగరెట్టూ వెలిగించి. 'విశ్వం! గోపికి నేవచ్చిన వార్త యింతవరకూ తెలీనేలేదంటావా? అతను నన్ను చూడ్డానికి రాకపోవడానికి కారణం నీకు తెలుసా'?

రాఘూ! నీవు అమెరికావెళ్లి నప్పట్నుంచీ గోపి నీమీద చాలా కోపంగా ఉన్నాడు. ఆనాడు నీ వీడ్కోలుకు తన చెల్లెలు నీతో బొంబాయివరకూ రావడమే ఆతనికి నీపై ద్వేషానికి అంకురార్పణ. ఒకసారి నీ సమాచారం నేనడిగితే వాడెల్లా చస్తే నాకేం అన్నాడు. తన చెల్లెలు నిన్నుగురించి తన్ని అడిగినప్పుడెల్లా యీలాగే చెప్తున్నాననీ చెప్పాడు. ఆతని చెల్లెలికీ నీకూ యింత స్నేహార్ధం ప్రబలడానికి నేనూ తోడ్పడ్డానని నాతోనూ అంతగా మనసిచ్చి మాట్లాడ్డం మానేశాడు. ఆమె ఎప్పుడూ నిన్ను స్మరించడం నీమూర్తినే ధ్యానించడం నీ ఆదర్శాలనే ఆమె అనుకరించడం తనకు గిట్టదనీ నీమీది ప్రేమవల్లనే నీ ఆలోచనా సలహామీదనే ఆమె మహారాజశ్రీ బ్యారిష్టరు గిరిగార్ని దగ్గరజేరనీకుండా తన్నే స్తూందనీ యిది తనకెంతో చిన్నతనంగా ఉందనీ ఎంతమంది దగ్గరో సిగ్గువిడిచి ఏకరువు పెడుతున్నాట్ట. ఆ అభాజనుడు గిరిగారుకూడా తనభార్య స్వైరిణి అని పలువురితో చెప్పుకు నేడుస్తున్నాట్ట.

నీవు దేశానికి రాగానే పీతై నంతవరకు నిన్ను వంచించటానికని ఒక పార్టీని లేవదీశాడు. రాఘూ! యీవృత్తాంతం నీకు ఆదేశ మేరాద్దామనీ వీలైతే నిన్ను అక్కడే ఉండి పొమ్మందామనీ ప్రయత్నించా'నని నిట్టూర్చి కథముగించాడు.

ఒక్క చిరునవ్వు నవ్వి విశ్వాన్ని వీపుతట్టాను ఏమన్నావు. పిరికిమాట? ఏమిటిది?ఆశ్చర్యం! విశ్వమే చెలిస్తూంట? అని నేనులేచి అతన్ని లేవదీశా పర్చీలోనుంచి. తల పంకించి సింహగర్జన చేశాడు విశ్వం. డ్రస్సు వేసుకొన్నాను. ఇద్దరంకలిసి క్లబ్బుకు వెళ్లాం. ఇంకా కొంతమంది మిత్రుల యిళ్లకివెళ్లి దర్శనం చేసి మధ్యాహ్నం భోజనానికి యింటికి వచ్చాను.

సాయంత్రం మూడున్నరకే యింత 'టీ' పుచ్చుకొని డ్రస్సు వేసుకొని సరిగా వేళకు సాంకేతికమైన నిర్ణీత స్థలానికి పోవాలని 'టాక్సీ' బయల్దేరాను.

నాకన్నా ముందుగానే వచ్చి సుగుణాలూ చెలికత్తె అక్కడ కాచుకుకూర్చున్నారు. నిన్నటి సశేషం అందుకుని గుక్కతిప్పకుండా కథ నడిపిస్తూంది సుగుణాలు. మధ్య మధ్యని ముక్కలందిస్తూంది ఆమె చెలికత్తె. నడుమ నన్ను ప్రశ్న అయినా వెయ్యనియ్యలేదు.

'రాఘూ! క్షమించు. ఆ గిరిగారి ముఖం నేచూడలేకుండా వున్నాను. నీవు యీదేశం వస్తున్నావని పత్రికల్లో చదివి నన్ను మరీ కఠినంగా చూస్తున్నాడు. నిన్నూ నన్నూ వంచించడానికిని అన్నతోకలిసి ఏవో కుట్రలు పన్నుతున్నాట్ట. నీవు దేశంలో దిగితే నామీద తనెల్లాగా నీళ్లు వదులుకోవలసి వస్తుందని అతనికి గట్టిగా తెలుసును. రాఘూ! సర్వాంగేణస్ఫూర్తిగా నీపదార్పితమైన యీ తనువు అన్యునికి స్పృశింప నవకాశమీయజాలదు. కత్తితో తాకి అయినా కోయనీయను. దూరాన్నుంచి తుపాకీతో కాల్చి చంపాలిసిందే' అని హోరున ఏడ్వడం మొదలెట్టింది. చెలికత్తె నిమ్మళంగా ఆవతలకి తప్పకొంది. చాలా సేపు అక్కడే సుగుణాలూ నేను ఒక్కళ్ళై విల్చిపోయాము. బాధ శమించాక వదల్లేక వదల్లేక చాలారాత్రి అయిందని చెలికత్తె వలపంత పెడితే ఆమెతో కలసి వెళ్లిపోయింది. నేను నా బసకువచ్చి భోంచేసి పరున్నా. నిద్రపట్టలా. పేపరు తీసి పఠిస్తున్నా. ఆదివారంనాడు పురప్రముఖులు నాగౌరవార్థ మొక డిన్నర్ పార్టీ ఏర్పాటు చేశారని ప్రకటించారు. ఫ్రీ ప్రెస్ రిపోర్టరు నా అమెరికా ప్రయాణం పరీక్షా ఫలితములు గురించి కొంచెం Note ప్రకటించాడు ఛాయాపటంతో. నేనున్న స్థితిలో ఆసమాచారాలు నా తలకేం ఎక్కలా. పేపర్లాగే గుండెలమీద పెట్టుకు నిద్రపోయాను.

మరో మూడు రోజులకు శనివారంనాటి ఉదయం. యింకా నే నిద్రమంచం మీదనుండి లేవక మునుపే సుగుణాలు చెలికత్తె వొగుర్చుకొంటూ మేడమీదకు పరుగెత్తుకొచ్చింది; నా పక్కదగ్గరకు వచ్చి లేపింది. మూడురోజుల్నుంచీ ఆ వేతలంపులతో ఆ ఆలోచనల్లతో బుర్రకాగిపోయి ఉండడంచేతా, పగలూరాత్రుల్లూ అవే పలవరింతలూ అవేస్వప్నాలూ అవడంచేతా, యిదీ స్వప్నమే యేమోనని కళ్లు నులుముకుంటూ లేచి కూర్చుని చూశా. నిజంగా మాసుగుణాలు చెలికత్తే.

'రాఘూ! త్వరపడు. ఆలసించిన కార్యము మించును' అంటూ పయ్యెదలో గుప్తంగా పదిలపరిచి ఉంచిన ఒక కవరు పైకితీసి అందులోనుంచి ఒక ఫిల్ము ముక్కతీసి నా చేతిలో పెట్టి 'ఇది ఆనాడు తోటలో రాత్రి ప్రొద్దుపోయేవరకూ మనం ముగ్గురం కూర్చుని సంభాషిస్తూన్నప్పు డెవ్వ

డో దుర్మార్గుడు మాటునుండి ఫొటో ఎత్తినాడు. అది వొకటేకాదు. రెండోమూడో రకాలు ఎత్తాడు. అని యింకోఫిల్ము నాచేతిలో పెట్టింది. అందులో సుగుణాలు నన్ను కౌగిలించుకొని ముద్దులు పెడుతూన్నట్లుంది. సరే! యింక చూడనక్కర్లా. ఇదుగో అతని ఎడ్రస్‌కూడా సంపాదించుకొచ్చాను. జాగ్రత అని అదిరే పెదిమలతో వణికే చేతుల్తో ఎడ్రస్‌కాగితం నాచేతులో పెట్టి 'పరువైన కుటుంబంలో ప్రసవించిన ఆడకూతురు, నీవు మహోత్కృష్ట దశకు రానున్న విద్యార్థి కుడవు. ఏంచేస్తావో' అని చెప్పి మాయమైంది. సరేనని గుండెరాయి చేసుకొన్నా, లేచి కాలకృత్యాలు తీర్చుకొన్నా. కాఫీ త్రాగి డ్రస్సు వేసుకొని బయల్దేరాను. ముందుగాపోయి విశ్వాన్ని కలుసుకొని సలహా అడుగుదామనుకొన్నా. మళ్లీ 'అలస్యం అమృతం విషం' అన్నారు, యిది ఎట్లా పరిణమిస్తుందో యింతకీ యీ అవసాన దశలో చెయి మించిపోయిన కార్యానికి ఒకరి సలహా ఏమిటని టాక్సీ వేసుకొని తిన్నగా ఆ ఫొటోగ్రాఫరు యింటికే బయల్దేరాను. ఒక పెద్ద భవనం ముందు టాక్సీ ఆపి యిదేయిల్లని చెప్పాడు డ్రయివరు. టాక్సీని పంపించేసి తిన్నగా వెళ్లి తలుపు తట్టాను. చాలా సేపటికి తలుపులు తెరువబడ్డాయి. బంట్రోతు ఎదురుగా నిల్చి 'పంతులు గారు పనిమీద ఉన్నారు, యిప్పుడు పోవలను పడదు' అన్నాడు. అతన్ని లక్ష్యంచెయ్యక తోసుకు లోపలికి వెళ్లాను. కొత్త పద్ధతులమీద అమర్చిన విశాలమైన చావడిలో యీజీచైరులో పడుకొని చుట్ట కాలుస్తూ పేపరు చదువుతుంటున్నాడు పంతులు. నన్నుచూచి దిగులు పడిపోయి ''కూర్చోండి'' అన్నాడు.

'పంతులుగారూ! కూర్చోడానికి రాలేదు. నే వెళ్లాలి. అర్జంటుగా అందుచేత నే కబురైనా చెయ్యకుండా స్వతంత్రించి తోసుకు వచ్చేశాను. వచ్చినట్లే మీరు వొంటరిగా ఉండడం కూడా లాభించింది. తప్పకుండా నాకోర్కె నెరవేరుస్తారనుకొంటాను.

'ఆ కోరికేదో సెలవీయండి వీలైతే తప్పక చేస్తాను.'

దానికి వీలూగీలూ అంటూలేదు. చేసి తీరాలిసిందే. క్రిందటి సోమవారం నేనూ జమీందారు గారి సుగుణాలు ఆమె చెలికత్తె ఊరవతల తోట్లో నుండగా, మీరు మాకు తెలీకుండా బాగుగా వచ్చి తీసిన ఫిల్ములు ఒరిజనల్సుతో సహా నాకిచ్చి వెయ్యాలి.

పంతులు చుట్ట దులుపుతుంటూ వకసారి ముందుకువంగి మళ్లీ పేపరు చదువుతున్నాడు.

పంతులుగారూ! నన్ను త్వరగాపంపాలి దయచేసి ఆఫిల్ములిచ్చేస్తే వెళ్లిపోతా. మీరివ్వకపోయినా నేను బలవంతాన్నయినా తీసుకువెళ్లడానికి సిద్ధమై వచ్చాను.

'నాయనా! అవకాశం చిక్కినప్పుడెవ్వరు పోగొట్టుకొంటార్రోయి! దీనివల్ల నేనో గొప్ప నిధి సంపాదింపవలెనని యున్నాను. ఊరక నీ వడిగినంతమాత్రమున యిచ్చివేయుటకేనా నే నింత శ్రమపడింది? ఇంక నువ్వు తీసుకోడానికా, అదుగో ఆ యినప పెట్టిలో ఫిల్ములున్నాయి. దానితాళం చేతులు నామొలలో ఉన్నాయి.

అయితే యివ్వరా?'

ఇయ్యకేం, కాపీలుకూడా సిద్ధంగావున్నాయి. రేపేగా డిన్నర్ పార్టీ అప్పుడందరితోపాటు మీకూయిస్తా. కావాలిస్తే కాంప్లిమెంటరీ'.

ఛీ! వదరుబోతా! యిస్తావా, యివ్వవా?

పంతులు చుట్ట చేత్తోపట్టుకొని లేచి నుంచుకొని బంట్రోతును పిల్చాడు.

అడుగు కదపనీకుండా రివాల్వరు తీసికొశ్చేశాను. పంతులు పడ్డాడు. గదితలుపు బిగించి, పంతులు మొలలో తాళంచేతులు తీసి యినపపెట్టి తెరిచి ఫిల్ములు జేబులో నిమిడ్చి బయటపడ్డాను. తిన్నగా విశ్వం యింటికిపోయి సంగతంతా అతనికి బోధించాను. ఇద్దరంకలిసి ఫిల్ములు భస్మంచేశాము. పన్నెండు గంటలకు పోలీసు లాకప్‌లో నున్నాను. 'ఏమైతేనేం పరువుగల స్త్రీమానం రక్షించాను విశ్వం' అన్నాను. 'దిగులు జెందకు చెయ్యవలసిన పని చేద్దాం' అని హుషారిచ్చి చక్కావెళ్లాడు విశ్వం.

మరోగంటకి ఊరల్లా పాకిపోయింది యీ వార్త గాలిలాగ. ఎందరో మిత్రులు నమ్మలేకపోయారట. నన్ను చూడ్డానికని వస్తే సబిన్‌స్పెక్టరు వదిలాడుకాదుట. జామీను ప్రయత్నాలూ వృథా అయాయని ఒక పోలీసు జవాను ఫారాకాస్తూ నిమ్మళంగా అన్నాడు. సరే, సాయంత్రానికీవార్త యీవినింగ్ పేపర్లలో పెద్ద ఉక్షరాల్లో పడకపోదు, మర్నాడు మూడోనాటికి దేశదేశాలా ప్రాకకపోదు. ఏమైతేనేం, పరువుగల స్త్రీ మానం సంరక్షించగలిగాననే సంతృప్తి నన్నిచింతలు నేటినీ దరికి రానీలా. రాత్రితిరిగీ లాకప్‌లో పెట్టేటప్పుడు విశ్వాసపాత్రుడైన 'హెడ్‌కానిస్టేబిల్' అన్నాడు, 'తెల్లారితే బ్రహ్మాండమైన ఉత్సవంలో పాల్గొని డిన్నర్ పార్టీలో అభినందన పత్రము లందగలిగిన ప్రభునికా యీ రాత్రి యీకఠిన జీమూత కంటకాగారము! అరే, అల్లా! నీసంకల్పములు వర్ణనాతీతములు' అంటూ తలుపులు బిగించాడు.

ఆదివారంఅంతా అందులోనే ఉన్నాను. తెల్లారితే సోమవారం అనగా చాలా చీకటితో నన్ను సెంట్రల్ జైలుకు చేర్చారు. మరోనాలుగు రోజులకు కేసు విచారణ ప్రారంభమైంది. సాక్షులు, క్రాసుపరీక్షలు, ఉత్తరసాక్షులూ ఏవీలేవు గనుక 'పబ్లిక్ ప్రాశిక్యూటరు' నేరారోపణచేసిన దానిమీద ఒకరిద్దరు 'ఆఫెన్సు' సాక్షులను విచారించి నేరం రుజువు అయినది. ఏమైనా ఆక్షేపణలుంటే చెప్పుకుంటావా అన్నాడు జడ్జీ.

న్యాయమూర్తీ! ఈలోకమునకు చెందని నేను ఎవర్ని గురించి ఎట్టి ఆక్షేపణలు చెప్పుకోదలచలేదు. నా అంతరాత్మ, నా మనస్సాక్షి ఏది నాకు సత్పథమనీ, కర్తవ్యమనీ బోధచేసిందో ఆ రీతి ప్రవర్తించాను. ఇంతకన్నా ఏంజరిగిందో నే చెప్పలేను. అని తలవాల్చుకొన్నా.

సరే, ఉరిశిక్ష విధించినానని న్యాయమూర్తి లేచి వెళ్లిపోయినాడు. విశ్వం వచ్చి కావిలించుకొన్నాడు. పోలీసులు విడదీశారు. రాఘూ! నాప్రాణం! అప్పీలు ప్రయత్నాలు కూడా వృథా అంటున్నారు అని వలవల యేడ్చాడు. దైవసంకల్పానికి అప్పీలు ఎవరితోనోయి? ఏంవద్దు. విచారించకు, నా సంతృప్తితో నన్ను పోనీ, అని వీపు తట్టి యీ నా ప్రణయబలి వృత్తాంతం అంతా రాసిన కాగితం అతని చేతికిచ్చాను ప్రేమలో కాని కత దందిస్తాడని. చదువరీ! యీలాంటి పరిస్థితిలో చిక్కుకుంటే నీవు మాత్రం ఏంచేద్దువు?

# కలలో కత్తినాటు.

(శ్రీ యస్. టి. రావు.)

సాయంత్రము కూరకి బజారుకి వెడుతూన్న మంగలి సింహాచలాన్ని చూచి "ప్రొద్దున్నే వచ్చి క్షౌరము చెయ్యాలిసుమా" అని చెప్పాను. అందుకు "చిత్తం! బాబు!" అని వెళ్లిపోయాడు మంగలి.

ఆరాత్రి నాటకానికెళ్లి చూసి తెల్లవారు ఝామున మూడుగంటలకు వచ్చి పడుకున్నాను. నేను చెప్పిన ప్రకారం ప్రొద్దున్నే సింహాచలం వచ్చి క్షౌరానికి లేపాడు. రాత్రల్లా నిద్ర లేక పోవుటచేత కళ్లు విడలేదు. తలనొప్పి కూడాను ఏలాగో లేచి చెంబుతో నీళ్లు పుచ్చుకొని అరుగు మీద చతికిలబడ్డాను. ఇదంతా సగం కళ్లు మూసుకునే చేశాను. సింహాచలం ముందు క్రాపు చేయడానికి ప్రారంభించాడు. క్షౌరం అతి సునాయాసంగా, సాఫీగా వెళ్లిపోతూంది. ఆ కూర్చున్నంతటిలోనే మళ్లా కునుకుపట్టింది. ఆ కునుకులోనే కల.

అదేవూరో నాకు తెలియదు, ఆవూరిలోనే మాయిల్లుంది. అది యిల్లుగాదు. గొప్ప భవనమే. నాలుగంతస్థుల మేడ. మేడచుట్టు నానావిధ ఫలపుష్ప వృక్షములతో కూడిన ఆరామము. దాని చుట్టూ పెద్ద ప్రహారీ. ఆభవనములో నేను మా అమ్మ వుంటున్నాము. మేము మహా ఐశ్వర్య ముతో తులతూగుచున్నాము. వంటకి వంటలక్క నౌఖర్లకి చాకర్లకీ లెఖ్ఖలేదు.

మా యింటిప్రక్కనే వేఙుదాసుగారను సంప న్న గృహస్థు కలడు. ఆయన యేదో ఆఫీసులో చిన్న గుమాస్తా యుద్యోగము చేస్తున్నాడు. ఆ జీతపురాళ్లు వారి కుటుంబానికి చాలీ చాలడంగా వున్నాయి.

వారి కుటుంబమంతా అయిదుగురు: ఆయన భార్య, పెద్ద కుమార్తె సుశీల, పదేండ్ల కొడుకు, ఏడు సంవత్సరాల కూతురున్ను. సుశీలకు చిన్న ప్పుడే పెండ్లయిందికాని మరుసటి సంవత్సరమే భర్త దివంగతుడైనాడు. చిన్నప్పుడే ముండమో యుటచేతనో, లేక గారాబముచేతనో కాని సుశీలకు మంగళ సూత్రము మినహాయింపుగా బట్టకట్టు, జడచుట్టు వగైరాలు సువాసిని వలెనే జరుగుతున్నాయి. వారింట్లో నాకతి చనువు. ఎందుచేత? వారు మాయింటిప్రక్క వారౌట చేతనున్ను, నేను గొప్పయింటి వాడనౌటచేత నున్ను.

సుశీల చాల అందమైన పిల్ల. ఇటువంటి పిల్లకి భగవంతు డటువంటి గతి యెందుకు పెట్టాడాని తిడుతూవుంటేవాడిని. ఆమె యెప్పుడూ మాయింటివద్దనే వుంటూంటేది. ఆమె కిప్పుడు పదిహేను వత్సరములు నిండినవి. వయస్సు రావటంతోనే యామె అందం ద్విగుణీ కృతం అయింది. మాయిద్దరి స్నేహం ఒకరినొకరు ప్రేమించుటలోనికి మారింది. నన్ను వదలి

ఆమె వక ఘడియ వుండలేకపోయేది. నేనా మెను వదలి నిముషమైనా వుండలేక పోయాను. మాయిద్దరి ప్రేమ దినదినాభివృద్ధి అవుతుంది. చివరకి మేము వివాహం చేసుకోడానికి నిశ్చయించుకొన్నాం.

మేమిద్దర మిట్లా కలసిమెలసి వుండడం మా అమ్మకి మాత్రం మనస్సులో యేమవాంతరము వస్తుందోయని కోౄరగా యుంటూండేది.

నేను ఆఖరుకు వెళ్లి వేణుదాసుగారిని అడిగే శాను. ఆయన మొదట వప్పుకోలేదు. చిట్టచివర కెన్నో ప్రమాణములమీద రాద్ధాంతముల మీద వప్పుకున్నారు. మా పెళ్లి స్థిరమైంది. "సుశీలా సాగరులకు వివాహమని" వూరూ నిండా పాకి అదెట్లానో మా అమ్మ చెవిలోగూడా పడింది. ఆవిడ అగ్నిహోత్రం వంత అయిపోయింది. నా వంతు ఆస్తి యిచ్చేసింది. తన వాటా యెవరికో యిచ్చేస్తానని బెదిరించింది. కాని యీ బెదరింపులు మా నిశ్చలమైన ప్రేమను అడ్డుకేస్తాయా?

చివరకి నాకు సుశీలకి వివాహ మయింది. కొన్నాళ్లకి నాభార్య సుశీల గర్భిణీ అయింది. మగపిల్లవాడు కలిగాడు. దినదిన ప్రవర్ధమానంగా యెదుగుతున్నాడు. వాడు మూడుమూర్తులా మానాన్న పోలికే! మాపిల్లవాడిని మాఅమ్మ దాసీలు అప్పుడప్పుడు తీసుకువెళ్లుతూండేవారు. మా అమ్మ వాడిని "చిట్టిబాబు" అని పిలుస్తూంది వాడు మా అమ్మని "మా మ్మామ్మ" అని వదిలే వాడు కాడు.

మా చిట్టిబాబును వదలి ఒక నిముషమైనా మా అమ్మ వుండలేక పోయేది. చివరకి మమ్ములను గూడ తన యింటికివచ్చి ఉండమంది. మేము మా అమ్మదగ్గరే వుంటున్నాము; కొన్నాళ్లకి మా అమ్మ చనిపోయింది. చిట్టిబాబుని అంతచనువుగా తీసుకుని ఆడించేవారు లేరు. ఆవిడపోవుటయే తడవుగా వాడు కూడ కొంచెం బెంగపెట్టుకున్నాడు.

ఒకనాడు మేడమీద డాబాపై క్షౌరము చేయించుకుంటూంటే మా చిట్టిబాబు అట్టే చక్కావచ్చి "మామ్మేది" అని నాయెడం తొడ మీద కాలేసి, భుజముమీద వాలేడు. వాడిబుర్ర నాముఖానికి తగలడంచేత చటాలునకుడిప్రక్కకు త్రిప్పినాను. అప్పుడు మంగలి నాకుడి చెంపేస్తున్నాడు. ఆత్రిప్పడంతోనే కత్తి నాబుగ్గలోనికి దిగి తెగిపోయి పెద్ద నాటుపడింది. "చంపేశావురా" అని పెద్ద కేకవేశాను. దానితో నాకు మెలకువ అయింది. సరిగా ఆసమయానికే సింహాచలం గూడ క్రాపుజేసి, ఎడం చెంప గీసివేసి కుడి చెంప గీస్తున్నాడు. ఆకలలో తల త్రిప్పాను కాబోలు నిజంగా కుడి చెంపమీద పెద్ద నాటుపడి రక్తమండలి అయిపోతూంది. సింహాచలం తెల్లబోయి నాకేసి వెర్రిమొహంతో చూడ్డం మొదలు పెట్టాడు, వాడలా చూస్తుంటే నాకేలాగోవుంది.

---

ప్రపంచములో గల బంగారములో యించుమించు సగము బంగారము అమెరికా సంయుక్త ప్రభుత్వములో నున్నది. ఆదేశమునలో 937,000,000 ల పౌనులు విలువగల బంగార మున్నది.

* * * *

బ్రిటనులోని ప్రతి యేడు సంసారములలో ఒక సంసారమునకు సంతానములేదు. ప్రతి ఎనిమిది గృహముల కొక మోటారుకారు వంతున నా దేశమున మోటారులున్నవి.

# ప్రేమ—వివాహసమస్య

(ఒక యువతి వ్రాసిన దైనిక గ్రంథభాగము.)

—ఫిబ్రవరి ౧౧

అర్థరాత్రి మెలకువ వచ్చింది. ఇందుకు కారణము కలలే—కష్టమునకు కారణమైన కలలే. అన్నీ వింత ఆసలు! నాకిటువంటి స్థితి రావడానికి కారణం నాకు తెలియకుండా వుంది. సుఖంగా నిద్రపోవడము అంటే యెలావుంటుందో నేను మరిచిపోయా ననిపించింది.

బయట తుపానుగాలులు వీస్తున్నాయి. వర్షం మహా తీవ్రంగా కిటికీ తలుపుల మీద కొడుతూవుంది. బ్రహ్మాండమైన ఉరుములు హోరారనే శబ్దం, కటిక చీకటి నా గదిని ఆవరించాయి. ఈసమయంలో మానవహృదయాన్ని పూర్తిగా దుఃఖమైనాసరే లేక సంతోషమైనా సరే ఆవరించి వుండాలి. చలి గజగజ వడకిస్తూవుంది. నెమ్మదిగా లేచి, దీపం ముట్టించాను. చీకటిమూకలని దీపపుకాంతి తరిమివేస్తూవుంటే నా హృదయంలో కొంచం ఆనందం కలిగింది.

నేను వ్రాత బల్లవద్ద కూచున్నాను. ఒకదానికీ యింకొకదానికీ యెటువంటి సంబంధముకాని లేనటువంటి—లెక్కలేనన్ని—ఊహాలు నా హృదయంలో బయులుదేరాయి. నన్ను నేనే మోసపుచ్చుకొనడంమంటే నాకు యిష్టములేదు. నాకు నేనే న్యాయముగా—అంటే మనోవాంఛలకు విరుద్ధంగా సంచరించడము అంటే యెంత మాత్రమూ యిష్టములేదు. నా శరీరంలోని ప్రతిభాగమూ సత్యమునే ప్రకటించచుంటుందని నా నమ్మిక. అటువంటి సమయంలో నన్ను నేనే యెందుకు మోసగించుకోనాలి? కృత్రిమ విధాల ననుసరించి నిర్మింపబడిన అసత్యవాతావరణంలో నేనెందుకు సాధ్యంకాని అభిప్రాయాల గురించి సాధువునై ఆలోచిస్తూ నాలో నేనే కుమిలిపోతూవుండాలి? మనం అనుకొనే—కోరే సౌఖ్యంలో నూరోవంతు భాగమన్నా యిందువల్ల మనకు ప్రాప్తిస్తుందా? ఇందువల్ల మనకు తృప్తి వొనగూడుతుందా? "దైవసంబంధమైన అసత్యమార్గము" సత్యమును అతఃపాతాళంలోకి త్రొక్కివేస్తుంది. అందువల్ల నిజమగు అభిప్రాయం ఆత్మయొక్క అడుగుభాగాన్నే అంటి

వుండి ఆఖరుకు మాయమైతే మాయమై పోతుంది; అందువల్ల సౌఖ్యం అనేది మన నుండి దూరంగా వెళ్ళిపోతుంది. రొంపిమంటితోనూ, ప్రమాదకరమైన గోతుల తోను నిండివుండే కొండలోయ అంటే నా వొడలు భయంతో కంపించిపోతుంది. ఉన్నత శిఖరాలమీద వుండే స్వచ్ఛమైన వాయువును పీల్చాలని నాకు అభిలాష. నన్ను క్రమ్మివున్న నల్లముసుగును తీసిపారవెయ్యాలని వుంది; వ్యక్తిత్వమునకు కారణమయ్యే స్వేచ్ఛాజీవనాన్ని అరికట్టే రహస్యశృంఖలాలిని బ్రద్దలగొట్టి వెయ్యాలన్న అభిలాష నాకు యెక్కువ. నాకు నేనైనా ఆత్మ సంబంధమైన సూక్ష్మ సంచలనాలి నన్నింటినీ బాహాటంగా ప్రచురించాలని నా వుద్దేశం. నా ఆత్మను నేనే వంచించి నాలోపములను నేనే కప్పివేసి నాలో యే పొరబాటు లేదనుకోనడము వల్ల నేను ప్రస్తుతం కన్న వున్నత స్థానానికి రాగలనా? నా జీవితం యిందువల్ల బాగుపడుతుందా? లేక బాహటంగా నాలోగల సుగుణాన్ని పొగడుకోవడమువల్ల పాడైపోతానా?.........గవాక్షం దగ్గరకువెళ్ళి అంధకారావృతమైన బాహ్యప్రదేశాన్ని చూచాను. నామనస్సులో ఆలోచనలు ఒకదాన్ని యింకొకటి తరుముకొంటూ పరిగెత్తడము మొదలుపెట్టాయి. ఇందువల్ల శరీరమునకు ఆయాసం కలిగినట్లనిపించింది. ఎవ్వరుగాని గడచిన దినపు జీవితాంశముల గురించి దీర్ఘాలోచన చెయ్యరాదు. అలా ఆలోచించడమువల్ల లాభంలేదు సరేకదా, మానవ హృదయం అందువల్ల యెత్తిరిల్లక పోవడమేకాక తునియలు తునియలుగా కోయబడినట్లై ఆఖరుకు నిరాశా సముద్రంలో పడిపోతుంది.

నాదొకవింత ప్రవృత్తి. ధనంలోను, తృప్తిలోను నా ఆత్మయొక్క శక్తి సామర్థ్యత అంతా చచ్చిపోయింది. అందువల్ల పట్టుదల అనేది చాలావరకు నశించింది. ఈవిధంగా హృదయక్షేత్రాన్ని దున్నే ప్రధాన పరికరము—నాగలి—నా ఆత్మ స్పష్టముగ తెలుపాలంటే తుప్పుపట్టిపోయింది అనక తప్పదు. నాకు నిజంగా డబ్బు లేకుండావుండి, మర్నాడు యెలా గడుస్తుందా అన్నచింతయే వుండివుంటే నా జీవితం ప్రస్తుతమునకు వలెగాక చాల సుఖవంతమై వుండేదిగదా అనిపిస్తుంటుంది. అప్పుడు జీవితముమీద యెక్కువ ఆనందం, ఆస వుండేది. ఎల్లవేళలా నేను నిండు జవ్వనని, నా జీవితం సౌఖ్య పూరితము అనుకొంటూ హాయిగా జీవితాన్ని గడిపేదానిని. అటువంటి పరిస్థితులలో నేను లేనిపోని వేదాంతములోనికి దిగేదానిని కాను.

కాని మన నిత్యసౌఖ్యాలున్నూ, స్వసంతృప్తిన్నీ బాధ్యతతో కూడుకొన్న కార్యాన్ని సాధించడానికి అవసరమైన శక్తినిన్నీ, ఫలాని కార్యాన్ని సాధించాలి అనే కోరికనిన్నీ లేకుండా చంపి పారవేస్తున్నాయి. ఇంక యీతప్పు త్రోవనుండి బయటబడడానికి మార్గం తెలుసుకొనడమే తటస్థించదు, కాని వొకవేళ అదే తారసిల్లితే అంతకన్నా దుఃఖము యింకొకటి వుండదు.

అందువల్లనే ప్రపంచలో యెవరిలోపాలు వాళ్లు తెలిసికొనలేక పోవడము, అందరూ సౌఖ్యమే ప్రధానమని తలుస్తూ న్యాయమూర్తుల్లాగు సంచరిస్తూ వున్నట్టుగా అనుకోంటూవుండడము తటస్థిస్తూవుంది. ఆత్మలో వున్న ప్రతిభాగాన్నీ పరిశీలించి యెందులో యే లోపముందో, యే విషయాన్ని సంస్కరించాలో యింక వారు తెలిసికొనలేరు......

ఆధునికకళ, వర్తనము—అంతా లోపభూయిష్టమే. మన జీవితమంతా రోగభూయిష్టమే. ప్రేమ, శోకము, మొదలైనటువంటి ఉద్రేకములు దేహమందలి నరములవల్ల రగిలెడు అగ్నివల్ల బయలుదేరుతున్నాయి. కాని ఆ ఉద్రేకంలో చాలవరకు ఉత్సాహమున్నది. ఆ ఉత్సాహమే శక్తి; బలము.

ఒకదానిని మించి యింకొకటిగ పెరిగిపోవుచున్న యీ చిక్కుల డొంకనుండి తప్పించుకొనుటకు నాహృదయం నిత్యమూ వాంఛిస్తూవుంటుంది, నిరాడంబరమైన అమాయకపు సాధారణ జీవితములో గల మాధుర్యము, ఆహా! నా హృదయాన్ని యెలా ఆకర్షిస్తూ వుందిగదా!

ఇప్పుడు దగ్గర బడుతూవున్న నా యీ వివాహ సమస్య అదెంచేతనో గాని నన్ను ప్రథమావస్థకు తీసుకు వెళ్లిపోతుంది. ఏమవుతుందో! ఏమూలకు నన్ను యీడుస్తుందో! నన్నేమిచేస్తుందో! నేను చెప్పలేను; ఊహించలేను కూడాను.

* * *

—ఫిబ్రవరి ౨౧

నా ప్రేమమూర్తిలో యెటువంటి మార్పుగాని పొడసూపలేదు? ఇదివరలో యెంతదయగా వున్నాడో, యిదివరలో యెంతటి విశ్వాసముతో వర్తిస్తూవున్నాడో యిప్పుడు కూడా అలాగే వర్తిస్తూవున్నాడు.—కాని అందుకు ప్రత్యుపకారముగా నేనుమాత్రం యేమిన్నీ–యెట్టి భావముగాని చూపించలేదు. అతనిమీద వొక విధమైనటువంటి అశ్రద్ధ జనించింది.

నిరాశ నా హృదయాన్ని నములుకు తింటున్నదని అతను గ్రహించు కొన్నాడు; కాని అతనివల్ల కాగలది యేమిన్నిలేదు.

నిన్నటిదినం నాతో మాటలాతుతూ "నాగత జీవితాన్నంతటినీ దగ్ధం చెయ్యడానికి యెటువంటి అవకాశమున్నప్పటికీ నేను దాన్ని సాధించడానికి సిద్ధంగా వున్నాను. భావిజీవన సౌఖ్యాలను అందుకు బలిగా యివ్వాలన్నప్పటికీ అందుకు నేను సిద్ధంగా వున్నాను." అన్నాడు నాప్రేమమూర్తి.

నేను నిశ్శబ్దంగా అవనతవదనంతో నిలబడ్డాను. ఇవన్నీ "వట్టి మాటలు" అని నేను అనుకున్నాను. అతడు అంతటితో ఆగలేదు. ఇంకా చాలావరకూ చెప్పాడు.—

"ప్రేయసీ. నా మాటలు నీవు నమ్మాలి. సామాజిక నియమాలవల్ల మనం నిజంగా అధోగతి పాలై పోతూవున్నాము. రహస్యంగా చేసే పాపములను సమాజము సహించి వూరుకొనడమేకాకుండా అటువంటి కార్యాలను చేయడానికి సమాజం మనలను ప్రోత్సాహిస్తూవున్నది మనం యేంచేస్తున్నామో మనకే తెలియదు-వదో చేస్తూవున్నాము. యౌవనమందున్న మనము అనుభవములేని కారణంచేత ఉద్రేకముచేత కలిగే కదలికవల్ల మనం యేమేమో పనులను చేసేస్తున్నాము. సీతాకోక చిలుకలలాగు వొక పువ్వునుండి యింకొక పువ్వునకు యెగురుతూవున్నాము."

ఇటువంటి జీవితంలో విచారానికి కారణభూతమైనయంశం చాలావరకు వుంది. ఇందువల్ల ఉదయించే బాధయొక్క భారాన్ని ముందుముందు మోయడము కష్టమాతూవుంది."

"ఆత్మ మలినమైన తరువాత పశ్చాత్తాపపడడమువల్ల ఫలితమేమిటి?" అని నెమ్మదిగా నేను అన్నాను. ఆసమయాన్ని జాలి అనేదే యెలా వుంటుందో నాకు తట్టలేదు.

నిరాశ, భయము ప్రేమమూర్తి నయనాలలో స్పష్టంగా ఆసమయంలో కనబడ్డాయి.

"ప్రేయసీ, నీవలా నిరాశపడ వీలులేదు. యింకా పావనమవడానికి యెంతో అవకాశం వుంది. నిజమైనటువంటి ప్రేమకు అసాధ్యమైన విషయం వొకటికూడా

లేదు. ఇదివరలో చేసిన పాపపరిహారార్థం ఒకవ్యక్తి త్యాగజీవితాన్ని గడపడానికి యెక్కువ అవకాశం వుంది. దీనిని ప్రేయసీ, నీవు అంగీకరించాలి.''

అతను యెంతో దీనంగా బ్రతిమాలుతున్నాడు. ఆకంఠంలో భయము యిమిడివుంది. నాభుజములమీద మృదువుగా తట్టాడు. ఆతని వాక్యాలలో సత్యము యిమిడియున్నదేమో! అందులో వున్న లోతుపాతులు అతడు కనుగొని యిప్పటికి అనుభవిస్తున్నాడేమో! అనవసరంగా నేనే యితన్ని నిందిస్తున్నానా? లేకపోతే నా ప్రేమమూర్తి చెప్పిన విధాన్ని సమాజ నియమాలలోనే యీ పొరబాటు లీనమై వుందా?

*　　*　　*　　*

—ఫిబ్రవరి ౨౭

నేను పురజనోద్యాన వనంలో కూచున్నాను. అప్పటికప్పుడే సూర్యుడు అస్తమించాడు. ఆ ఉద్యానవనానికి తరుచు అంతయెక్కువమంది రారు; అందులోను నిన్న నేనున్న సమయాన్ని అక్కడకు యెవరూ రాలేదు. అంతా నిశ్శబ్దమయమై యుంది. నిద్రలోనికి మునుగుతూవున్న ప్రకృతి నాలోకూడా నిశ్శబ్దమునే ప్రవేశపెట్టింది. ప్రాణములులేని పక్షుల్లాగు యెండిపోయినఆకులు నేలరాల్తూవున్నాయి.

కలత జెందియున్న నా ఆత్మయొక్క దుస్థితిని ఆ ఎండాకాలపుగాలి తీవ్రత మరింత యెక్కువ చేసింది.

నెమ్మదిగా రాత్రి ప్రవేశిస్తూవుంది. క్రమంగా అంతమొందుతూవున్న దినాన్నంతటినీ రాత్రి అఖరుకు తన నల్లని ముసుగులోకి తీసుకుంది. ఆకులులేని ఆ వృక్షాలు దుఃఖంయొక్క ఆకృతిలా కనబడుతూ వున్నాయి.

నేను ఆలోచనలో చిక్కి వున్నాను. వాడియైన వేడిసూదుల్లాగు నా వుద్దేశాలు నా యెదను గ్రుచ్చివేస్తున్నాయి. చల్లని మృదులహస్తం తగులుటవల్ల కలిగే సౌఖ్యాన్ని కొంతవరకు అనుభవిస్తామన్నట్టుగా ఆకలత సమయాన్ని నాదుఃఖాన్ని అణచి, హృదయానికి శాంతి కలుగజేయగల యేదన్నా విషయం కనబడుతుందేమో—మెదడుకు తడుతుందేమో, అనుకొంటూ ఆ సమయాన్ని చాలావరకు ఆలోచించాను.

కాని నా హృదయంలో భయంకరమై భీభత్సమొనరించేటటువంటి పెద్ద తుపానువొకటి బయల్దేరుతూవుంది.

ఎలాగు విశ్వయించుకొనడానికీ అప్పుడు తోచకుండా వుంది. ఈ అల్లకల్లోలము నుంచి నన్ను ఒక నిశ్చలమైనటువంటి గట్టి విషయమే—తలంపే ఆసమయాన్ని రక్షించగలదు......అంతా ఆఖరుకు యెలాగు అంతమౌతుందో తోచడము లేదు. నేను నిస్సహాయనై వున్నాను.

''ఒక వ్యభిచారిణిని నీవు వివాహం చేసుకుంటావా?'' అని నిన్న నా ప్రేమమూర్తిని అడిగాను.

అతడు ఆశ్చర్యంతో భయంతో నిండిన కళ్లతో చూచాడు. ఆ తరువాత నెమ్మదిగా లేదన్నట్టుగా తలవూపేడు.

నేను నిశ్శబ్దత వహించాను.

''మంచిమార్గమున్నుండి తప్పిపోయి పాపపంకిలమైన అవినీతి పథముల బడిన స్త్రీలందరికన్నా యీ పురుషులు యెంతమాత్రమున్ను యెక్కువ కారు'' అని నేననుకున్నాను.

అతని వైఖరి గమనించాను చాలా శ్రద్ధతో. నాహృదయంలో వున్న అభిప్రాయం యెటువంటిదో అతడు గ్రహించాడని అతని చూపులబట్టి నేను తెలుసుకొనగలిగాను. ఏదోవొక పెద్ద దెబ్బ తగిలినట్టుగా నా ప్రేమమూర్తి వణకాడు.

* * * *

—మార్చి ౫

నిజంగా యువతీయువకులమధ్య చక్కని ప్రేమ వర్థిల్లడానికి అవకాశం లేదా? లేకపోతే నేను అనుకొన్నటువంటి ప్రేమకు యీ ప్రపంచంలో యెడము లేదా?

కొంత తీవ్రంగా ఆలోచిస్తే ప్రపంచంలో ప్రస్తుతం వ్యాప్తమై యున్నటువంటి వాటికి పురుషుని స్వార్థవర్తనమే కారణమని తేలుతున్నది. స్త్రీ పురుషుల మధ్య అయినదానికిని కానిదానికిని హెచ్చుతగ్గులు నిర్మించినది పురుషుడే. అందు మూలమున పురుషులు వున్నతస్థాన మలంకరిస్తూ స్త్రీలను చాలా అవమానంతో

చూస్తూవుండడమేకాక తక్కువగా గౌరవిస్తూవుండడము తటస్థిస్తూ వున్నది. ఈ కారణంచేత ప్రేమ అంతబాగా యీ ప్రపంచంలో వర్థిల్లడము లేదు.

ఇంతలోనే వ్యవహారము అంతమొందివుంటే కొంతవరకూ బాగా వుండేదే, అటువంటి "పొరబాటు"ను పురుషులుచేసి యుండలేదు. పురుషులకు కొన్ని న్యాయములు స్త్రీలకు కొన్నిన్యాయములు యేర్పరచినారు. అందుకోసమే కొన్ని దేశాలలో పురుషులు అనేకమంది స్త్రీలను పెండ్లి చేసుకొనవచ్చుననీ, స్త్రీ మాత్రం పురుషు డెటువంటివాడైనా సరే అతని దగ్గరే బ్రతకాలనీ నిర్ణయింపబడింది.

ఇటువంటివన్నీ సామాజిక నియమాలక్రింద పాటింపబడుతూ వున్నవి. ప్రేమ వున్నచోట నిజముగా యెటువంటి ప్రహరీ గోడలైనాసరే నిలువలేవు. కాని ప్రస్తుతం ప్రేమకే సరియైన ఆస్కారం వుండడములేదు. లేకపోతే ప్రపంచంలో యింత కష్టం యెందుకుకలుగును? ప్రేమకు ప్రస్తుతం ఆటంకాలుగా కులం, కుటుంబగౌరవం ధనము, బిరుదులు మొదలైనవి అన్నీ కట్టకట్టుకొని అడ్డుగా వస్తున్నవి. అందువల్ల జీవితం యెంతమాత్రమున్ను సౌఖ్యవంతంగా పరిణమించడములేదు.

ఇప్పుడు నాకు సంప్రాప్తమైనటువంటి యీ కష్టాన్ని యెలాగు తొలగించుకోవడము? ముండ్ల కిరీటాన్ని వోపికతో ధరించుకొందునా?—అది నాకు సాధ్యం కావడములేదు. నామనస్సు అటువంటిపనికి యెన్నడును అంగీకరించదు. పవిత్రమైన నాకు పవిత్రమైన వర్తన అవసరము. అందులోననే సౌఖ్యం, సంతృప్తి, సత్యము వున్నదని నా యభిప్రాయం. ఇంక యీ సమస్యను యెలాగు పరిష్కరించడము? ఎలాగు జీవితాన్ని గడపడము? ఏవిధంగా ప్రేమకు తగిన ఫలాన్ని పొందడం? —ఏదిదారి?

## జాతీయ గీతము—

(శ్రీ బంకిమ చంద్రుడు.)

సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం ॥వందే॥

శుభ్రజ్యోత్స్న పులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం, వరదాం, మాతరం ॥వందే॥

త్రింశత్ కోటీకంఠ కలకలనినాదకరాళే
ద్వాత్రింశత్ కోటీభుజైర్ధృత కరకరవాలే
కే బొలేమా తుమి అబలే-బహుబలధారిణీం నమామితారిణీం
రిపుదళవారిణీం మాతరం ॥వందే॥

తుమివిద్యా తుమిధర్మ తుమిహృది తుమి మర్మత్వం ప్రాణాశ్శరీరే
బహుతే తుమి మానశ్శక్తి హృదయే
తుమి మా భక్తితుమారేయి
ప్రతిమాగడి మందిరే మందిరే ॥వందే॥

త్వంహిదుర్గా దశప్రహరణధారిణీం, కమలాకమల విహారిణీ
వాణీ విద్యాదాయినీ, నమామిత్వాం
నమామి కమలాం అమలాం అతులాం
సుజలాం సుఫలాం, మాతరం ॥వందే॥

శ్యామలాం సరలాం సుస్మితాం భూషితాం
ధరణీం భరణీం మాతరం ॥వందే॥

# నవ్వు పువ్వులు

అతడు:--మా అమ్మ చేస్తూవుండేది-అటువంటి రొట్టెలు నీ వెందుకు చెయ్యలేవు?

ఆమె:—చెయ్యలేకేమి? మీ నాన్నగారు బాధపడుతూవున్నట్టుగా అజీర్తితో మీరుకూడా బాధ పడడానికి సిద్ధమయితే నే నటువంటి రొట్టెలే చేస్తా.

*　　*　　*　　*

న్యాయవాది:—నీవు, యీ విషయంలో న్యాయమయినటువంటి నా అభిప్రాయం అడిగితే—

కక్షిదారు:—అయ్యా, తమని న్యాయమడగడము లేదు, అది నాకే తెలుసు, మీ వకీలు సమాధానం యివ్వండి బాబు. *　　*　　*

"నేను యింటిదగ్గర లేని సమయాంలో మా పనిమనిషి యేంచేస్తా వుంటాడో నేను చెప్పగలను."

"ఇవ్వాళ యేంచేశి వుంటాడు?"

"మామూలు ప్రకారంగా నిద్రపోయి వుంటాడు?"

*　　*　　*　　*

"మీ రిద్దరూ ముద్దుపెట్టుకొంటూ వుండగా నాకళ్ల బడరాదు?"

"కాదు, మీరు మమ్మల్ని యెప్పుడూ కనిపెట్టుకు తిరుగుతూవుంటే మేమేం చెయ్యడం?"　　*　　*　　*　　*

హార్మోనీ వాయించడము ముగించిన భార్య:—అదేమిటో గాని హార్మోనీ వాయిస్తూ వున్నప్పుడు నా మనస్సు క్రుంగిపోతుందండి.

ఆమె భర్త:—ఔను, నామనస్సుకూడా హార్మోనీ ఆగేవరకూ మందుతూ వుంటుంది.　　*　　*　　*　　*

తండ్రి:—(సోమరిపోతు కొడుకుతో) నీవు యింత సోమరిపోతులాగు వున్నావే, పెద్దవాడ్వి బ్రతికేవాళ్ల మధ్యవుంటే యేంచేద్దువు?

సోమరి బాలుడు:—(కొంచం ఆలోచించి) జేబుగుడ్డలు, చేతిగుడ్డలు అమ్ముతూవుంటా.　　*　　*　　*　　*

తల్లి:—నాయినా, యివ్వాళ అల్లరి లేకుండా తగాయిదాలు, లేకుండా బాగా వున్నావు, నాకు చాలా సంతోషం; రేపటికేదన్నా కావాలో.

బాలుడు:—రేపటిదినమంతా నాయిష్టము వచ్చినట్టుగా అల్లరిచెయ్యనియ్యి, నీవు కొట్టకూడదు, తిట్టగూడదు.

# బాలగీతాలు.

## ప్రకృతి గీతము.

"ఆనంద కృష్ణ."

నీళ్లల్లో నీసారు
నే జాతు నమ్మరో!
ప్రణయ స్వరూపిణీ!
ప్రకృతిదేవి!

అబ్బబ్బ! నీరూపు
తబ్బిబ్బు బడఁజేసె
ప్రకృతిదేవి! యింక
ప్రక్క రాదుగు.

కాలానలోజ్జ్వల
జ్వాలలన్నీ కోప
ఫలము నేఁగందు నే
ప్రకృతిదేవి!

వద్దువద్దమ్మరో!
ప్రాణులఁ హింసింప
పాపంబు కాదటే
ప్రక్క రాదుగు.

చెట్లపై గుట్లపై
చెలువొప్ప నిలుచుండి
ఏళ్ల గట్టులపైని
రాళ్లపైఁ గూర్చుండి.

చల్లన్ని గాలిలో
మెల్లనా నీ పాట
పలుమరు విందు నే
ప్రకృతిదేవి!

హాయి హాయోయమ్మ!
హరియించె ప్రాణాల
ప్రక్కకుఁ బోయి నీ
పాటనాపు.

చిమ్మన్ని చీకటిఁ
కమ్మన్ని తెమ్మెరల్
వీచుచుండూ నట్టి
వేళ నేఁ గాంతున్.

చంద్ర తారకలను
చదలు గప్పున నదో!
పలుమారు నోయంబ!
ప్రకృతిదేవి!

అయ్యయ్యొ! యిదియేమి?
అతి భయంకరమయ్యొ
వెల్తురిచ్చి త్వరగ
వెలుగు మాన్పు.

రక్తాం బరంబుల
రహినొప్ప దాల్చి నీ
ప్రియునకు నెన్నెన్నొ
ప్రేమంబు ముద్దులఁ
రయమొప్ప నిమ్మరా
ప్రకృతిదేవి!

పచ్చన్ని వరిచేల
పైన నే నిలుచుండ
పతికేల ముద్దిత్తు
ప్రక్కఁ బొమ్మ.

# బద్ధాంజలి

స్వర్గీయ బి. టి. కృష్ణమాచార్యులు.

※

**అశ్రుతర్పణ—**

భువిని మూడేండ్లు క్షయతోడఁ బోరుసల్పి
దక్షిణాయన మందున ధరణికొరిగి
యుత్తరాయణ పుణ్య కాలోదయమున
భీష్మునింబలె జీవముల్ విడచినావు!—

*　　*　　*

జన్మమొందిన దాది కాసంతమైన
నొక్కదినమైన సౌఖ్యంబు నొందలేదు
ఈ మహాప్రపంచక రణసీమయందు
నొక్కతీరునఁ బోరితి వోమహాత్మ!—

*　　*　　*

సేవకావృత్తి తగదని చిన్ననాడె
పరులకడ నీచజీవనోపాధి విడచి
నిష్కలుష భక్తి ముక్తిపునీతమైన
హరికథల జీవయాత్రను జరిపినావు!—

*　　*　　*

రాజరాజులకైనను లక్ష్యమిడక
ఆకలికి దప్పికికినోర్చి వీఁకతోడ
భక్తియే మంత్రమును ముక్తిభుక్తిగాఁగ
గడపినాఁడవు యేబది కాలములను

*　　*　　*

ఏదినీకిత్తు?—నీ ఋణంబెట్లు తీర్తు?—
ముప్పూరము మమ్ముగంటివి ముద్దుసుతుల
నిర్వదేడులు సాకితి విలను తండ్రి?—
భక్తి నే నిచ్చు నశ్రుతర్పణము గొనుము

*　　*　　*

ఇహమునందున కష్టాలకెల్ల నోర్చి
పరమపద మందితివ శనిబాధ తొలఁగి?—
ప్రభుదయామృత బిందువర్షమ్ముచేత
హృదయ దావాగ్ని చల్లార్చుకొనుము తండ్రి!

*  *  *

క్షుతమహాయోధునింబలె జగము వీడి
యల జగన్నాయకుని ప్రణయాంక సీమ
నలసి నిద్రించు నిజ్జూచి యతులరాగ
మెలుక నాతఁడె విశ్రాంతి నొసఁగునీకు.—

***

## ప్రణవోపాసన—

అరయ నాదం బకారంబ నాఁగనొప్పు
మించుకళను మకారం బటంచుఁ దెలసి
బిందువును కారమంచు సంప్రీతి నెఱిఁగి
ప్రణవమూర్తిని భక్తితోఁ బ్రస్తుతింతు!

***

## మనీషార్పణ—

ఒకడు నీకిడె నుష్ణాశ్రువొక్కకణము
ఒకఁడు హృదయార్పణ మొనర్చె
—నొకఁడు తనదు
కవిత నొసఁగె,—
నింకెందఱో కానుకలెన్నొ
భక్తితో సమర్పించిరి పరమపురుష!—
ఏదినీ కిచ్చువాఁడ?—ననాథుఁడేను;
స్వాంతమును ముందు ప్రియురాలి వశము జేసి
నాఁడ,—మగుడ గ్రహియింప నా తరంబె?
మానసం బిచ్చగింపదు భవ్యమూర్తి!—
ప్రణయ దావాగ్ని మనసునఁ బ్రజ్వరిల్లి
లోని జలమెల్ల హరియించి లోనెడాగె
ఎచట గలదింక నశ్రువు నెచటదెత్తు!—

కవిత నర్పింపమందువా కఱువిషాద
కలుష భూయిష్ట మకట-నిష్కలుషమైన
నీదుచరితంబు మలినముం జేయు నధిప!—

*　　　*　　　*

ఎన్నికష్టాలఁ జిక్కిన నిన్నుమరువ
ఎన్ని యోచన లున్నను నిన్ను మరువ
ఎన్ని ప్రేమలు గల్గిన నిన్నుమరువ
స్వామి చేకొను మొక్కెద భక్తిభరిత
మగు మదీయ మనీష సమర్పణంబు
సేతు!
పాపినై తిని నే నెఱుంగ జెప్పుచుంటి
పరము కాసింపఁబోను నపరిమితంబు
లైన నరకబాధలఁగూడ ననుభవింతు,—
కాని యెందున్న నీ నామగాన మేను
పాడుచుండెడు భాగ్యమ్ము జఱఁగఁజేసి
ధన్యునింగనుఁ జేయు మీదాసజనుని

***

పాంథుఁడా!

ముద్దులొల్కెడు మోముపై ముంగురులవి
చెదరి యల్లలనాడుచు బెదరుచుండె
సకలపక్షులు గూండ్లలో సద్దుమణగె
ఎవరికోఱకిట్లు పాంథుఁడా యేగుచుంటి?—

*　　　*　　　*

కడలవెలిగించు నక్షత్ర కాంతిలోన
మేనిపై స్వేదకణములు మెరయుచుండె,
సాంధ్యరాగంబు మాటకు సమసిపోయె
యెవరికోఱకిట్లు పాంథుఁడా యేగుచుంటి?—

*　　　*　　　*

రాళ్లు రప్పలు ముండ్లతోఁ గ్రాలుచుండు
చీమదూరంగ రానట్టి చిట్టడవిని
గోత్ర పాషాణముల గుసగుసలు సల్పు

బుడుత సెలయేళ్ల లోఁబడి నడచి నడచి
యెవరికొఱకిట్లు పాంథుఁడా యేగుచుంటి —

* * *

వెదురుపొదలెల్ల జీబురు రొదలతోఁడ
నిన్ను వలదంచు వారించుచున్న వవిగో! —
కన్నె పువ్వులు పులకించి కన్నుగలిపె
ఎవరికొఱకిట్లు పాంథుడా యేగుచుంటి? —

* * *

జిమ్ముమను చీఁకటిఁ గన్ను జెమ్మగిల్లె
కంటకంబులచేఁ గాళ్లు కందిపోయె
రాళ్ల తాకున వ్రేళ్లన్ని రక్తమయ్యె
ఎవరికొఱకిట్లు పాంథుడా యేగుచుంటి? —

* * *

మోరపైకెత్తి దిక్కుల మూయుకనుల
దృష్టి కేంద్రీకరించియు దీక్షతోడ
అంగపంగల బోవుచు నరయు వేమి
ఎవరికొఱకిట్లు పాంథుఁడా యేగుచుంటి?

***

---

## ద్వితీయ వత్సర విజయారంభము.

ఆనందబోధిని ఆంధ్రగృహములందలి బాలురు మొదలుకొని వృద్ధులవరకును చదివి ఆనందించుటకు తగిన హంశములతో చిత్రములతో ప్రతి ఆంగ్లమాసారంభమునను వెలువడుచున్నది. ఆ యా గృహములందలి ప్రతివారును విరామ సమయములయందీ యుత్తమ పత్రికను చదువుచు సంతసించుచున్నారు. సూక్ష్మ మార్గముల ననుసరించి సుబోధలనుగావించు యీ ఆనందబోధిని మీయొక్కయు మీ మిత్రులయొక్కయు సహాయమును గోరుచున్నది. పత్రికాభివృద్ధి ఉదారులగు మీమీద నాధారపడియున్నది. వెంటనే చందాదారులై విద్యుక్తధర్మమును నిర్వహింపుడు.

# *నంగనాచి

వనవిహారి.

నిజాము రాష్ట్రములో నొక ఏలేశ్వరమున్నట్లు శ్రీశైల మహాత్మ్య మెరుకపరచుచున్నది. తూర్పు గోదావరిజిల్లా పెద్దాపురము తాలూకాలో ఏలేశ్వరమను గ్రామమొకటి యున్నది. జగత్పండితుడని ప్రఖ్యాతిగాంచిన ఏలేశ్వరోపాధ్యాయులు నైజామునకు జెందిన యేలేశ్వర నివాసుడని కొందరును, కాదు పెద్దాపురమునకు యిరువది మైళ్ల దూరములోనున్న యేలేశ్వర గ్రామ నివాసుడని మరికొందరును పరిశోధకులు తమతమ యభిప్రాయముల దెలిపియున్నారు. కాని యేలా మహానది యొడ్డుననున్న యేలేశ్వరమే వీరి నివాసస్థలమై యుండవచ్చునని యనుకొనుటకు తగిన రీతిగ పెద్దాపురము దరినున్న యేలేశ్వరమున్నది. వత్సరమందు తొమ్మిది మాసములవరకును ప్రవహించుచుండు యేలామహానది తోయములు చాల పవిత్రములు. ఆశ్రమ వాసుల కనుకూలముగ నుండులాగున చేరువనే పర్వతము లనేకములు కలవు. అందువలన ఆంధ్రదేశపు గొప్ప విద్వాంసుడని విఖ్యాతిగాంచిన యీ మహాపండితుడు యిక్కడనే నివసించి తన విద్యాజ్ఞానమును నలుదెసల వ్యాపింపజేసెనని మనము నిర్ణయించుకొనవచ్చును గాన యీయన ఎక్కడ కాపురముండెనో శాస్త్రరీత్యా అంత చర్చచేయవలసిన యగత్యము ప్రస్తుత మపేక్షణీయము కాదు. మహామహోపాధ్యాయ పదవాక్య ప్రమాణజ్ఞుడగు యీతని యశోచంద్రికలు నేటికిగూడ దిగంతములు వ్యాపించి ఆంధ్రుల విద్యాగురుత్వమును వేనోళ్ల జాటుచుండుట గమనింపదగిన యంశము.

సకలశాస్త్ర పారంగతుడైన యీతనిగృహము నాటి కాలమునం దొక పెద్ద విశ్వవిద్యాపీఠముగ నుండెడిది. అనేక దేశములనుండియు వేలకొలది విద్యార్థులీతని యాశ్రమమున కరుదెంచి సంస్కృతభాషను పూర్తిగ నభ్యసించుచుండెడివారు.

మన ఉపాధ్యాయుడును ఆ వచ్చినవారల బహుప్రేమ వాత్సల్యతలతో జూచుచు విద్యల నేర్పి శిష్యుల విశ్వతోముఖ పండితులుగ తయారుచేసి వారివారి గృహములకు పంపి వేయుచుండెడివాడు.

## నంగనాచి

ఏలేశ్వరుల కొక పుత్రికతప్ప వేరెట్టి సంతానమును లేదు. పేరు నంగనాచి. ఆమె రూపమున చక్కనిచుక్క. ఏకమాత్ర సంతానయగు నంగనాచి తండ్రిప్రేమ కెంతో పాత్రురాలు. తండ్రి

[*నంగనాచి యను నామె ఆంధ్రదేశము యొక్క ఒక గొప్ప విదుషీమణి, శాస్త్రజ్ఞురాలు. ''ఏమియు నెరుగని నంగనాచివే'' యను సామెత కీమెయే మూలకారణము. తెలుగు మండలముల లోని బ్రాహ్మణజాతియం దిదివరలో కలిగిన సాంఘిక పరివర్తనమునకు యీమె వివాహ వృత్తాంతమే హేతువుగ చరిత్రవేత్తలైన పరిశోధకులు వక్కాణించుచున్నారు. నాడులు, శాఖలు, సీమలు అను విభజనము సాంఘికముగ యీమె జీవితానంతరమే వచ్చినట్లు వదంతి.]

విద్యార్థులకు పాఠముల జెప్పు సమయమున నంగనాచియు వారలతో కలసి కూరుచుండి సకల విద్యల కరతలామలకముగ నభ్యసించుచుండెడిది.

## రామాశ్రమి

ఒక దినమున రామాశ్రమి యను నొక విద్యార్థి ఏలేశ్వరుని కడ నున్నత విద్య నభ్యసించుట కరుదెంచెను. రామాశ్రమి యిరువది వత్సరముల ప్రాయమువాడు. స్ఫురద్రూపి. పొడవునకు తగిన దేహమును, దేహమునకు తగిన వర్చస్సును వీని కన్నింటికిని వన్నెనిచ్చు అత్యద్భుత మేధా సంపన్నతయు అతనికడ నుండెను.

జగత్పండితుడు మొదట నీ యువకుని పరీక్షించెను. షడ్దర్శనములు, వేద వేదాంగములగూర్చిన సకల శాస్త్రాంశముల నాతడు పండితుని పరీక్షకాగగలిగినాడు. ఆ తరువాత యేలేశ్వరోపాధ్యాయు లాతని తన విద్యా పీఠమునందు ప్రధాన శిష్యునిగ జేర్చుకొనెను.

తెలివిగల విద్యార్థులకు విద్యగరపుట యన గురున కెంతయు నాహ్లాదకరముగ నుండును. ఏలేశ్వరోపాధ్యాయులు తనకు దెలిసిన విద్యా రహస్యముల నన్నింటిని మనఃపూర్తిగ రామాశ్రమికి గరపెను. రామాశ్రమియు కడు శ్రద్ధా భక్తులతో ప్రవర్తించుచు గురువు చెప్పిన శాస్త్రాంశముల నన్నింటిని మననము చేయుచుండెడివాడు.

జగత్పండితునకు రామాశ్రమిపై పరిపూర్ణమగు విశ్వాసము గలిగెను. అతనిని విద్యా పీఠమందలి ప్రధాన పండితునిగ నుపాధ్యాయులవారు నియమించిరి. విద్యార్థులందరికిని రామాశ్రమి యే లోటుపాటులు లేకుండ విద్యగరపెడివాడు.

బాలికయగు నంగనాచియు రామాశ్రమికి శుశ్రూష గావించుచు విద్యల నభ్యసించుచుండెడిది. తండ్రికి తగిన కొమరిత యనుపించుకొనవలెనని నంగనాచి యభిలాష. ఒక్కమారు చెప్పినంతనే యేవిషయమునైనను గ్రహించుచుండెడిది. తనపై జగత్పండితుల కెట్టి యనురాగము జనించెనో రామాశ్రమికి కూడ నంగనాచిపై నట్టి ప్రేమ గలిగెను. ఆశ్రమధర్మముల పాటించి శరీర పరిశ్రమ యొనరించు సమయములకూడను రామాశ్రమి నంగనాచికి విద్యల గరపెడివాడు. నంగనాచి యిట్లు రామాశ్రమి కడనుండి చాల విద్యల నేర్చెనది. ఐనను శుశ్రూష చేయుట మాత్ర మామె మానలేదు. రామాశ్రమి యేదియైన విషయమును బోధించుచుండ నంగనాచి మునుపటివలెగాక అతడు చెప్పునది పరధ్యాన్నముగ వినుచుండెడిది. ఆమె దృష్టి యంతయు రామాశ్రమి సుందరవదనముపైపే పోవుచుండెడిది. రామాశ్రమి మాత్రము యీ మార్పును గమనించి యుండలేదు.

## యుక్తవయస్సు

రామాశ్రమి సంపూర్ణ విద్యాంసుడయ్యెను. ఇంక నాతడట నేర్చుకొనవలసిన దేమియును లేదు. ఉపాధ్యాయుల పుత్రికయగు నంగనాచీ కుమారియు చాలవరకు చదువును పూర్తి గావించె ననవచ్చును.

నంగనాచి యిప్పుడు పదునొకండు వత్సరముల కన్య యయ్యెను. జగత్పండితు డామె వివాహమునకు తొందరపడవలసి వచ్చెను. సకలవిద్యల నభ్యసించిన ముద్దుల కొమరితకు తగినవరు నెక్కడ సంపాదించుటయా యని ఏలేశ్వరోపాధ్యాయులు రేయింబవళ్లు దీర్ఘాలోచన గావించెడివారు.

కాని తన పుత్రికకు దగినవరుడు ఆతని కెక్కడను మరియే యితర విద్యాపీఠముల యందుకూడ కానబడలేదు. సౌందర్యమున నేమి, విద్యయందేమి తన కొమరితకన్న మిన్నయగువా డొక్క రామాశ్రమియే కానబడుచుండెను. అతనికి నంగనాచి నిచ్చి వివాహము గావించిన బాగుగనుండును

కాని తనకడ శిష్యునిగ సేవచేయుచు విద్యనభ్యసించుచున్న యాతనికి తన కొమరిత నిచ్చుటంత మంచిపని కాదని యాత డనుకొనియెను. పాప మెట్లు నిర్ణయించుటకును ఆతనికి తోచకుండెను.

## ప్రేమ వల్లిక

పండితరామాశ్రమి యిక విశ్వ విద్యాపీఠమును విడువవలసిన దినములు దగ్గరపడుచుండెను. ఆతని కెటుపోవుటకును తోచకుండెను. గురువును వీడిన యనంతర మేమిచేయుట యను చింతయే ఆతనిని రేయింబవళ్లు వేధించుచుండెను.

అది మధ్యాహ్నము మూడుగంటల సమయము. వేసవికాలము. తాటియాకు గ్రంథము నొకదానిని బట్టుకొని ఆరామమందలి యొక గున్నమామిడి చెట్టు మొదట దర్భాసనమును వైచుకొని ఆతడు కూరుచుండెను. పత్రముల నటునిటు త్రిప్పుచుండెనేగాని ఆతని మనోదృష్టియంతయు దానిపైని లేదు. కంఠమునెత్తి హాయిగ చదివెడి యలవాటు గలవాడు పాప మేలనో పాత్రమును ఉస్సురను ఉచ్ఛ్వాసమును విడచుచు ఒకప్రక్క పడవైచెను. పదినిముసము లాతడు యెదుటనున్న విశాల ప్రదేశముపైపు దృష్టిని పోనిచ్చెను. ఆతని కనులనుండి అశ్రువులు జలజలరాల నారంభించెను.

## జన్మసంబంధ రహస్యము

మునుపటివలె యిప్పుడు నంగనాచి ఆటలాడుట లేదు. రామాశ్రమి వ్రాసిన మృదుమధుర శ్లోకముల గోరువంకల సంగీతములో కలిపి మెల్లగ పాడుచు తనలో తా నానందించు కొనుటలేదు. ఒంటరిగ నొకచో కూరుచుండి యేమేమియో ఆలోచించుకొనుచుండెడిది.

నంగనాచికి యేమియు తోచకుండెను. తల్లిదండ్రులు నిదురించుచుండిరి. విద్యార్థులందరును తమ తమ పాఠముల వల్లెవేయుచుండిరి. ఆబాలిక చేతనొక తాటియాకుల గ్రంథమును బట్టుకొని వృక్షచ్ఛాయల నడచుచు రామాశ్రమి కూరుచుండిన చెట్టును సమీపించి నిశ్శబ్దముగ నాచెట్టు వెనుక నిలచెను. రామాశ్రమి నంగనాచి రాకను గమనించలేదు. ఆతడు స్వవిషయమునుగూర్చి యాలోచించుకొనుచు భావిజీవిత మంధకార బంధురమని చిత్రించుకొని యేకాంతముగ వెక్కి వెక్కి ఆడుదానివలె వాపోయుచుండెను.

నంగనాచి రామాశ్రమియొక్క దుఃఖము నైదునిముసములకన్న నెక్కుడు కాలము చూడజాలకపోయెను. ఆమె హృదయము విదారితమయ్యెను. వెంటనే ఆమె సాహసించి ఆతని ముందునకు బోయి నిలచెను.

హటాత్తుగా తన యెరుకలేకుండనే వచ్చిన గురుపుత్రికను గాంచిన రామాశ్రమి విచారభరమున కనుల నుదయించిన కన్నీటి బిందువుల, యంగవస్త్రమున తుడిచికొని చిరునగవు తెచ్చుకొని నంగనాచిని కూర్చుండుమనెను. ఇరువురును కొంతవరకు మాటలాడలేదు. తుదకు రామాశ్రమి "నంగనాచీ! ఇట్లు వచ్చితివేమి?" అని ప్రశ్నించెను. నంగనాచి మాటలాడ పెదవి దెరచెనుగాని మరల యేలనో యూరకొనియెను. ఆమె యేవిషయమునన్నో మనమున సందేహపడుచున్నట్లు మహా మేధాసంపన్నుడగు రామాశ్రమి గ్రహించెను. ఆమె వదనమున నుదయించిన మార్పునుగూడ ఆతడు గుర్తించకపోలేదు. మరల రామాశ్రమి నంగనాచిని ప్రశ్నించెను "ఏమియును లేదు; కాని, మీరేల..." అని ఆమె యూరకొనియెను.

రామాశ్రమి తన యశ్రువులను నంగనాచి గుర్తించినదని గ్రహించియు తనహృదయ వేదనను తెలిపి ఆమెను కష్టపెట్టుట కిష్టపడకపోవుటచే దానిని కప్పివేయుతలంపుతో నాతడు "నేనా? ఏమి? నేనేమిటి?" అని డగ్గుత్తికతో తడబడి

సమాధానమొసంగ, యింక గూఢముగ ప్రశ్నించుటవలన లాభములేదని ఆమె తలంచి "మీరేల దుఃఖించుచున్నారు?" అని యడిగెను.

రామాశ్రమికి యేమని జవాబిచ్చుటకును తోచలేదు. అతడెంతటి పండితుడైనను హృదయపూర్వక వాత్సల్యముగ నొక బాలిక యడిగిన ప్రశ్నకు తప్పించుకొని సమాధానము నొసగుటెట్లా యని యించుక ముందువెనుక లాలోచించవలసినవాడయ్యెను. తుదకు యెటులనో యీసంభాషణనుండి తొలగించుట కాతడు ప్రయత్నించెను. కాని లాభము లేకపోయెను. ఆకన్య పదేపదే "మీవిచారమునకు కారణము తెలుపరా? ఆశ్రమధర్మములు కఠినములుగ నున్నవియా? మా తల్లిదండ్రులు మీయెడ నుదాసీనముగ వర్తింపుచున్నారా?" అని శరపరంపరలుగ ప్రశ్నలతో గ్రుచ్చి గ్రుచ్చి నాముద్దు బాలిక యడుగ నారంభించినది.

ఆబాలికయొక్క తీరుగాంచిన రామాశ్రమి మనోవేదన, మరియొక మార్గమునుబట్టి చిరునగవు దెచ్చుకొనుటతో నాతడు "ఇందొక్కటియు నామనోవేదనకు కారణము కాజాలదు. నీ జననీ జనకులు నన్ను వాత్సల్యముతో జూచుచున్నారు. వారి నట్లు నిందించిన నా కెక్కడ లేని పాతకములును తప్పక చుట్టుకొను"నని బలికెను.

"అట్లయిన నిక మీ రిటు లొంటరిగ గూరుచుండి దుఃఖించుటకు కారణము?"

రామాశ్రమి పలుకలేదు. ఆతడు శిరమును వంచుకొని యొక్క నిట్టూర్పు విడచెను.

రామాశ్రమి వర్తనము గాంచిన నంగనాచి కనుల నీరునిండెను. ఆమెకంఠము గద్గదిక యయ్యెను. "ఇంకను మీ దుఃఖమునకు కారణమును తెలుపరా?" యనియెను.

రామాశ్రమి కిక చెప్పక తప్పినది కాదు. "ఏమియును లేదు. నా భావిజీవితమును గూర్చి యించుక తలంచితిని" అని నెమ్మదిగ బలికెను.

"అదియేమి? మీ భావిజీవితమునుగూర్చి తలంచితిరా? అటులైన చింతిల్ల నేల?" అనెను.

రామాశ్రమి కొంతవరకు బదులుచెప్పజాలక పోయెను. తరువాత "నా భావిజీవితము దుఃఖమయము."

దానికి నంగనాచి హృదయావేగ మెక్కుడయ్యెను. "ఏల? అట్లు నిర్ధారణ చేయగలరు?" అని ఆమె బదులు పలికినది. "నాయనువారెవ్వరును నా కీ ప్రపంచమందు లేరు. ఏకాకినై సంచరింపవలసినది తప్ప నా కిక వేరెట్టి గతియు లేదు. ఇంక నా భావిజీవితము దుఃఖమయము గాక వేరేమి" అని యూరుకొనియెను.

నంగనాచి హృదయము బ్రద్దలైన ట్లయ్యెను. కనులశ్రుపూరితము లాయెను. గద్గదకంఠమున నా బాలిక యేదియో చెప్పుటకు రెండుమారులు పెదవుల కదలించెను గాని లాభము లేకపోయెను. శోకభర మెక్కుడయ్యెను.

తుదకు తెగించి ఆమె "ఇట్లు నిరాశా వాక్యముల బలికి నాకేల లేని దుఃఖమును కలిగించెదరు." అని బలికినది.

రామాశ్రమికి నంగనాచియొక్క యీకడపటి వాక్యములు వింత గొలిపెను. ఆతడు కొంతవరకు పరధ్యాన్నముగ నుంటినా యనుకొనియెను. 'ఇట్టి నిరాశా వాక్యముల బలికి నాకేల దుఃఖమును గలిగించెదరు' అను నాబాలిక వాక్యము లాతని హృదయమును తాకిన ట్లయ్యెను.

నంగనాచి యేమి ప్రత్యుత్తరము వచ్చునో యని ఆతురతతో వేచియుండెను.

ఇంతవరకును నంగనాచియొక్క హృదయము నెరుగని రామాశ్రమికి ఆమె వాక్కు లగమ్య

గోచరములుగ నుండుటచే "ఏల అట్లు బలికితివి?" అని యాతడు నెమ్మదిగ ప్రశ్నించెను. నంగనాచి యిటునటు పరికించినది. కనుచూపు మేరలో నెవ్వరును కానబడలేదు. హృదయమున గలదానిని దాచియుండుటవలన లాభములేదని ఆబాలిక నిశ్చయించుకొని " నేనుండగ మీభావి జీవితము అంధకార బంధుర మెట్లుకాగలదు?" అని యనెను.

"అది యెట్లు?"

"నేను మిమ్ముల మనసార వరించితిని"

ఈమాటల నాలించిన రామాశ్రమికి ఆశ్చర్యమును, భయమును ఒక్కమారే యావేశింప "అది యెట్లు?—అది యెట్లు? నీవు గురుపుత్రివి. అదియుగాక నేను నీకు కొంతవరకు విద్య గరపితిని గదా? ఇట్లు నీవు తలంచుట న్యాయమా?"

నంగనాచి ముందుగ నంతయు దృఢపరచుకొనియే యున్నది. విద్యావతియైన ఆమె రామాశ్రమిని ఒప్పించుటకిప్పు డుద్యుక్తురాలై యిట్లు పలుక సాగినది. "ఇందేమి పొరపాటున్నది? అన్నియు నెరిగిన మీరిట్లు పలుకవచ్చునా? శుక్రాచార్యుని కడ శిశ్రూష చేయవచ్చిన కచునకు రాక్షస గురువు తనకొమరిత యగు దేవయానిని నొసగి వివాహముచేయ ననుమతించలేదా? ఇక మీరు గురువులను విషయమునకు జవాబు మిగిలియున్నది. అదియొక యాటంకముగ మీరు చెప్పుచున్నారు. కాని బిల్హణకవి యామినీకామినిని వివాహ మాడలేదా?" అని యుద్వేగమున పలికెను. అటుల తెగువజేసి మాటలాడ గలిగినను సిగ్గుఆవరించి తుద కాబాలిక యించుక తలవంచుకొనవలసి వచ్చెను.

సమంజసముగనున్న యీసమర్థన కేవిధమగు సమాధానమునొసంగుటకును రామాశ్రమికి సాధ్యపడలేదు. అదియుగాక ఆలేప్రాయపు బాలిక యొక్క అశ్రుపూరిత నయనములయం దాతనికి నిరుపమానమగు నిష్కలంక ప్రేమ కానబడుచుండెను. అంతటి ప్రేమను గురిపించుచున్న ఆబాలిక నిక నెవ్వరేని గాంచినచో తక్షణమే ఆమెను సంతుష్టి పరచెదరు. నిజముగ ధర్మానువర్తనము గాకపోయినను వికసిత వదనము యీకారణమున వివర్ణమగుచున్నదనిన చూచుచు నుండగలవారెవ్వరు?

కాని రామాశ్రమి మాత్రము యేదియో హృదయవేదనకు లోనయ్యెను. ఆమె వదనమును గాంచి తానును అశ్రులరాల్ప దొడగనే గాని వల్లె యని తలయూపజాలడాయెను. బాలిక హృదయమున ఆవేదన హెచ్చుచుండెను. అటులామె చాలసేపు సదుత్తరమును బడయకుండ నిరీక్షింపజాలక "ఏమీ! నన్ను పరిగ్రహింపరా?" యనెను.

రామాశ్రమి యింకను ప్రత్యుత్తర మీయడాయెను. తుదకు "నంగనాచీ! నీ ప్రేమను చూరగొనుటకు నే నర్హుడను కాజాలను. నీ విశ్వాసమును గ్రహించితిని. నిన్ను నేను ప్రేమించితిని. కాని నంగనాచీ! నే నసహాయుడను. తెగువ చేయజాలను" అనియెను. ఆమె కనేక యనుమానములు గలిగెను. "నే నందముగ లేనా? నాయందేమిలోపమున్నది?" అని తనలో తాననుకొనెను.

ముఖలక్షణమును బట్టి ఆమె హృదయోద్వేగము నాతడు గ్రహించెను. "నంగనాచీ! నీవు వేరుగ తలంచవలదు. నేనొక్క ప్రతిబంధకము వలన నిన్ను చేపట్టజాలకున్నాను" అని తలవంచుకొనెను.

నంగనాచి కేమియు దోచలేదు. ఎంతసేపాలోచించినను దానివలన యేమియు లాభము లేకపోయెను. పాపమా బాలిక యింక యేమి చేయగలదు? హృదయవిచారము దుర్భరమగుచుండెను. ఎట్టులైనను రామాశ్రమిని ఒప్పించ

వలయును. లేకున్న ఆమెకు మనోశాంతి యెక్కడ? తన్ను రామాశ్రమి చేపట్టుట కడ్డుగనున్న ప్రతిబంధక మేమియో తెలిసికొనవలయునని ఆమె మరల తెగువజేసినది. కన్నీటిని చీరచెరగున దుడిచివైచుచు "ఒక్క ప్రతిబంధక మున్నదిగాన నిన్ను చేపట్టజాల" నన్నారు, ఆ కారణ మెట్టిదో తెలిపెదరా? రెండు మూడు మారులు ప్రశ్నించినను రామాశ్రమి ప్రత్యుత్తర మీయడాయెను. నంగనాచి అవమానింపబడినట్లుగ తలంచెను. ఆమె హృదయము బ్రద్దలైనట్లయ్యెను. ఇంక రామాశ్రమి సమక్షమున నామె కూరుచుండ లేకపోయెను. లేచి గృహాభిముఖయయ్యెను.

బాలిక తనకై అంతగ విలపించుటను గాంచి రామాశ్రమియు దుఃఖించెను. కనుల నీరు గ్రుక్కుకొనుచు అట్లామెను బోనిచ్చుట కాతని మనస్సొప్పలేదు. వెంటనే లేచి నంగనాచి కరము బట్టుకొని వెనుకకు గొనివచ్చి కూర్చుండజేసి తనకు దుఃఖము వచ్చుచుండినను దానిని దిగమ్రింగి ఆమె నోదార్చుచు "నంగనాచీ! నీ వింతపట్టుబట్టితివి నిన్ను పరిగ్రహించుట కియ్యకొనని కారణము కడు రహస్యమైనది. చెప్పనందులకు వేరుగ తలంచితివని నేను గ్రహించితిని. అది నా జీవితరహస్యము. అది యెవ్వరికి గాని తెలియజేయకుండ నుంచవలయును. బయటబడెనా నాటితో నాకీ ప్రాంతముల తావేయుండదు. ఐన నీరహస్యమును తెలుపక తప్పదు కాని నాయీ రహస్యము నెవ్వరికిగాని వెల్లడిచేయనని ముందుగ మాట యిచ్చిననే గాని నేను చెప్పజాలను." అని యనెను.

మీరు నన్ను నమ్మరా? మీ రహస్యమును నేనెన్నటికిని బయటు బెట్టుదానను గాను. నాయందు పరిపూర్ణ మగు విశ్వాసముంచి మీరహస్యమును చెప్పుడు."

"నంగనాచీ! అది నా జన్మసంబంధ రహస్యము" అని రామాశ్రమి యనెను.

"ఏమీ! జన్మసంబంధమైనదా? నాకేమియు బోధ యగుటలేదు."

రామాశ్రమి రహస్యమును నంగనాచికి చెప్పివేయ నిర్ణయించుకొనెను. "ఔను అది నాజన్మసంబంధమైనదియే. నేను విశ్వకర్మ సంతతికి జెందిన వాడను. నాకు విద్యయెడగల వాత్సల్యమువలన నా నిజవంశమును మరుగుపరచి ఋషేయ బ్రాహ్మణుడని చెప్పుకొనుచు విద్యాపీఠముల నన్నింటిని చుట్టివచ్చితిని; అట్లు చెప్పకున్న నన్ను దరిదీసి నాకు మీశాఖా బ్రాహ్మణులు విద్యల బోధింపరు. విద్యా వ్యామోహమువలననే కులవృత్తినికూడ మానితిని. ఈ సంగతి మీతండ్రిగారికి తెలిసినను నా ప్రాణములు నాకు దక్కవు."

కొంచము సేపాతడు నిశ్శబ్దముగ నుండెను. కనులు తెరచి నంగనాచి చూచుచుండెను "నిన్ను చేపట్టజాలనని చెప్పుట కిదియే కారణము. నేను పౌరుషేయ బ్రాహ్మణుడను, నీవు ఋషిసంతతి బ్రాహ్మణుల కన్యవు. అట్టి సమయమున భిన్న శాఖీయులమైన మన యిద్దరికిని వివాహమెట్లు పొసగును?" అని రామాశ్రమి పలికెను.

నంగనాచి మరల కొంచముసే పాలోచించెను. ఆమె రెప్పవైన వేయకుండ చూచుచుండెను. రామాశ్రమి కామె చూపులయొక్కయర్థము బోధకాలేదు.

ఆమె పెదవి కదల్చుటకు ప్రయత్నించుచుండెను. ఏమి చెప్పునో యని రామాశ్రమి భయ సంభ్రమములతో వేచియుండెను.

"ఏది యెటులున్నను నేను మాత్రము మిమ్ము వివాహమాడ నిశ్చయించితిని. నా జీవితమును సుఖవంతము జేయుటకేనియు మీరు నన్ను చేబట్టవలయును. ఇందులకు మీరు మారు మాటాడరాదు. ఇంతవరకును మీ జన్మరహస్యము నెట్లు దాచియుంచితిరో యింక ముందుకూడ నట్లే

యుంచుడు. మిమ్ము తప్ప వే రెవ్వరినిగూడ నేను చేపట్టజాలను. ద్విజులమైన మన వివాహము యయాతీ దేవయానల పరిణయమునుబోలి ఆదర్శప్రాయముగ నుండుగాక" అని పలికెను.

రామాశ్రమి యిక కాదనజాలక పోయెను. సరే యని సమాధాన మొసగెను. నంగనాచి హృదయము సంతసించెను.

* * *

ఏలేశ్వరుడు పండిత రామాశ్రమికి తన యేక పుత్రిక నంగనాచి నిచ్చి వివాహ మొనరించెను. యువదంపతు లిరువురును హాయిగ కాలముగడుపుచుండిరి. మూడు వత్సరముల కాలములో కడు రూపసులగు యిరువురు బిడ్డలు ఆ యువదంపతులకు జనించిరి. వారే కొరతయును లేకుండ హాయిగ కాలము గడపుచుండిరి.

## నిజము బయట బడినది

జగత్పండితున కెవ్వరో గురుకట్నముగ కొంత సువర్ణము నొసగిరి. అతడా బంగారము నేమి చేయును? నంగనాచికి నగలుచేయించుట కుపయోగించవలసినదని భార్యకోరగ నట్లె యనెను. ఒక విశ్వకర్మను రప్పించిరి. అతని కా బంగారమును తూచి యొసగిరి. అత డేవిధమగు కల్తీని చేయకుండ చూచుటకు మామగారల్లుడగు రామాశ్రమిని కాపు పెట్టిరి.

రామాశ్రమి స్వర్ణకారుని యెదుట దర్భాసనమువైచుకొని కూరుచుండి యుండెను. ఇంతలో భోజనమునకు వేళయైనది గాన స్నానార్థము నీళ్లుతోడితినని భార్య కేకవేసెను. రామాశ్రమి లోనికి పోయెను. విశ్వకర్మకు సమయము చిక్కెను; ముందుగనే సిద్ధముగ నుంచిన మారుజాతి లోహము నా స్వచ్ఛమైన అపరంజిలో గలిపి వేసి తేడా బంగారమును జాగ్రతచేసికొని మామూలు ప్రకారము బంగారు కణికెను పట్టెడ మీద బెట్టి సాగగొట్టుట కారంభించెను.

స్నాన మాచరించుచున్న రామాశ్రమి కా శబ్దము వినబడెను. రెండు మూడు క్షణము లాలించినతరువాత నాతడు విశ్వకర్మ సువర్ణమును సంకరముచేసెనని అచ్చటినుండియే కేకవేసెను.

చుట్టుపట్లవారుగూడ పరుగిడివచ్చిరి; ఏలేశ్వరునకు ఆగ్రహమువచ్చెను. "ఏమీ! బంగారమును సంకరముచేసి మాబంగారము నపహరించితివా?" యని కేకలిడెను.

"అన్యాయముగ నేల నా మీద నిందమోపెదరు" అని స్వర్ణకారుడు ప్రత్యుత్తర మొసగెను.

ఆ సమయముననే తడిగుడ్డలతో రామాశ్రమి వచ్చి విశ్వకర్మ వైచిన ప్రశ్నకు సమాధానముగా "ఆముక్క యొక్క శబ్దముబట్టి తెలియుట లేదా?" యనెను.

విశ్వకర్మ ఒక్క క్షణకాలము తెల్లబోయెను. అతడు తానెట్టి స్థితిలోనున్నదియు తెలిసికొనెను. తాను బంగారము దొంగిలించెననుసంగతి బయట బడినది; అవమానమైనది. ఆత డింక యూరకుండగలడా? కసి తీర్చుకొనవలెనని నిశ్చయించి విశ్వకర్మ తీక్షణ దృక్కులను రామాశ్రమిపై బరపెను. రామాశ్రమి తానెట్టి విషమ పరిస్థితుల యందు జిక్కువడియున్నదియు గ్రహింపజాలకుండెను. అస్వర్ణకారుడు లేచి నిలచెను. వ్రేలితో రామాశ్రమిని జూపుచు "మీయల్లుడు పౌరుషేయశాఖా విశ్వకర్మ బ్రాహ్మణుడు గాని మీ ఋషి సంతతి బ్రాహ్మణుడుకాడు. మిమ్ములను మోసగించినాడు" అని పలికెను.

"అబద్ధము" అని రామాశ్రమి యెదిరించెను.

ఏలేశ్వరుల కేమియు తోచకుండెను. నిజముగ రామాశ్రమి తన్ను మోసగించెనా యని హృదయము తహతహ కొట్టుకొనజొచ్చెను.

విశ్వకర్మ ఒక్క యడుగు ముందునకు వైచి "నామాటల నమ్మరేని ఋజువు పరచెదను." అని యనెను.

"ఏమిటి బుజువు?" అని ఏతేశ్వరుడు ప్రశ్నించెను.

విశ్వకర్మ ప్రక్కనున్న పళ్లెరమున జలము పోసెను. రామాశ్రమి హస్తములందు రెండు గంటరకాలముంపించెను. వ్రేళ్ల క్రిందిభాగమునుండి యింతవరకు నణగియున్న ఆనకాయలు బయటబడినవి. అంత విశ్వకర్మ వాని నక్కడి వారికి చూపుచు "చూచితిరా యీకాయలు! సుత్తె మున్నగు పనిముట్లబట్టు నలవాటుండుట వలననే యేర్పడిన కాయలివి" అనియెను,

రామాశ్రమి విశ్వకర్మ బ్రాహ్మణుడని బుజువయ్యెను. ఏలేశ్వరుల కెక్కడలేని కోపమును కలిగెను. తన కొమరిత వర్ణేతరుని వివాహమాడెనను అవమాన మాతడు సహింపగలడా మరి? బంగార మపహరింపబడిన తగవు చివర కిట్లు పరిణమించినది. పీడవదలి పిశాచిపట్టుకొని నట్లు ఉపాధ్యాయుడీ యకస్మాత్సంఘటిత విషయమును తలవంచుకొనినాడు. గుట్టుబయలైన మీదకూడ నిక కొమరితను రామాశ్రమితో నేలేశ్వరుడు కాపురముచేయనిచ్చునా? కొమరితయగు నంగనాచిని బిలచి "జరిగినదేమియో జరిగినది; ఆ ద్రోహికి నీసంతానము నొప్పగించి మాంగళ్యమును త్రెంచివేయుము. వానికి ఘటశ్రాద్ధముచేసి నిన్ను ప్రాయశ్చిత్తమున సంస్కరించి బ్రాహ్మణ్యములోనికి స్వీకరించెదను."అని సలహా యొసగెను.

నంగనాచి యూరకొనలేదు. తండ్రి తన్నెంత గారాబముతో చూచుచువచ్చినను భర్తను పరిత్యజించవలసినదిగ చెప్పిన తండ్రిమాటల నామె లెక్కచేయగలదా? విద్యావతియగు నంగనాచి తండ్రి నుద్దేశించి "మీరు అటులనకుడు, నాభర్తనుగాని బిడ్డలగాని విడచి ఒక్క నిముసమేనియు మనజాలను. నాకు భర్తతోడిదె లోకముగాని మీకుల నియమములతోను, ఆచార వ్యవహారములతోను కర్మలతోను నాకు పనిలేదు."


* * *

ఏలేశ్వరునికి యేమిచేయుటకు తోచలేదు. వివరములు తెలియకుండుట వలననే గదా యిట్టిది జరిగినదని యూతడు విచారించెను. ఆతడు యికముందేనియు నిట్టివి జరుగకుండ జేయుటకు కొన్ని కట్టుదిట్టముల జేయవలయునని యనుకొనెను. బాగుగ ఆలోచించి ఆంధ్రదేశమందలి బ్రాహ్మణ్యమును చిన్న చిన్న నాడులుగను సీమలుగను విభజించి యేనాటి వారు ఆనాటివారితోడనే సంబంధ బాంధవ్యములు సాగించవలెననియు ఒకనాడు వారు యింకొకనాడు వారితో సంబంధములు చేయరాదనియు నిర్ణయించెను. తెలుగు దేశమునందలి హిందూప్రజలయం దిట్టి సాంఘిక నిర్బంధముల బ్రవేశపెట్టిన వారిలో రాయన భాస్కరుని తరువాత యేలేశ్వరుడే ప్రముఖుడని తాము వినిన సంగతుల మెకంజీ దొరగారు సంగ్రహించి ప్రాచ్య పుస్తక భాండాగారమునందు భద్రపరచిన సంపుటములయందు లిఖించినారు. యల్లా దీక్షితీయమను ధర్మశాస్త్రమును బరిశీలించినచో న్యాయశాస్త్రముల పేరిట సాంఘిక కట్టుబాటు లెటుల కాలక్రమమున బిగింపబడినవియు తెలియగలదు.

* * *

నంగనాచి రామాశ్రమి మాటకు జవదాటక సహధర్మచారిణికి దగినట్లు వర్తించుచుండెను. పండిత రాయలవలె రామాశ్రమియు బౌద్ధరాజుల నాశ్రయించి వారలయొద్ద గొప్పగొప్ప సత్కారముల బడసి అనేక యుద్గ్రంథముల రచించెను.

# దేవదాసీల అభివృద్ధి ఛాందసులకు కంటగింపు.




దేవదాసీలు:—అమ్మా! మమ్మీ ఘాతుక జీవనంనుంచి తొలగించు!

భారతమాత:—భయపడకండి, మీరంతా హాయిగా పవిత్ర జీవితాలను గడుపవచ్చు. శాంతం వహించండి.

ఛాందసులు:—ఈతల్లి ముంజే యింతపనీ చేస్తుంది. ఈమె ఆటలు సాయనియ్యకూడదు. ఈపగ్గాలతో లాగి వీళ్లని యిందులోపడేస్తాం. ఎలా తప్పించుకుంటారో! మన చేతులలోనుంచి జారనియ్యడమే!

[హిందూఛాందసులు పాపపంకిలమయిన ఒక మహాసముద్రము మధ్య అంటరానివాళ్లు దేవదాసీలు, మున్నగు సంఘాలను త్రోసివేశారు. దేవదాసీలను భారతమాత ఆపాపసముద్రమునుండి తప్పించడానికి ప్రయత్నిస్తూ వుంది. ఛాందసులు పైకి లాగబడుతూవున్న దేవదాసీలు వున్నతొట్టెను పగ్గాలతో క్రిందికి లాగడానికి ప్రయత్నిస్తూవున్నారు.]

# న్యాయముపేర జరిగే సామాజికాన్యాయాలు. ౨



అంటరాని వానిగా వున్న పుల్లయ కొడుకు రాముడు దారిని వెళ్తూవుంటే శాస్త్రిగారు జపాన్నిమాని బండబూతులు తిట్టారు, దారిని పోతూవున్న నాయుడుగారు శాస్త్రిగారిని బలపరుస్తూ "రాముడుగాణ్ణి" గాడిదా అని తిట్టారు.



"రాముడుగాడ్దే" క్రైస్తవమతం స్వీకరించి "రామ్సే" గామారి చదువుకుని కలెక్టరుగా తయారయి, తన గ్రామానికే వచ్చాడు. శాస్త్రిగారు దేవుడికి వేసినమాల ప్రత్యేకంగా తీసుకుని యెదురువెళ్లి స్వయంగా ఆ మాలను రామ్సే మెళ్లోవేసి సాష్టాంగ దండప్రణామములు ఆచరించారు. నాయుడు గారు బహుమానాల పళ్లాలు పట్టుకు వచ్చారు. పదవిరాగానే అంటరానివాడు పూజార్హుడయాడా ఛాందసులకు?

# సర్వ తేలు విషసంజీవిని

(రిజష్టర్ ట్రేడ్డుమార్కు)

మందు పడినతోడనే విషము పారిపోవును! ఏడ్పుతో వచ్చువారు నవ్వుతూ పోవలయును!!

ఈమందువల్ల గుణము లేదని ఋజువుచేయువారికి 100 రూపాయలు బహుమతి.




మనదేశములో ఈమందు ప్రతియింటిలోను ముఖ్యముగా యుండితీరవలయును. ఇది ఆంగ్ల, యునాని, ద్రవిడ, ఆంధ్ర వయిద్య నిపునులవలన మెప్పుదలపొంది యున్నది. యెన్ని దినములు నిలువయుంచినను ఈమందుయొక్క గుణము మారదు. తేలు, నంద్రగబ్బ, జట్టి, పాము, ఎలుక, ఇంకను యితర విషజంతువుల విషములను రెండు నిముషములలో పరిశుద్ధముగా నివారణ కలుగజేయును,

ప్యాకెట్టు 1-కి 0-8-0.
తపాలా ఖర్చు 0-4-0.

ఒకేసారి 3 ప్యాకెట్లు కొనువారికి
తపాలాఖర్చుతో సహా 1-8-0.

,, 12 ప్యాకెట్లు కొనువారికి
తపాలఖర్చుతో సహా 5-0-0.

వర్తకులకు 100-కి 25 చొప్పున కమిషను యివ్వబడును.

## ఓటోలీల సెంటు




ఈ సెంటు మిక్కిలి వాసనగలది. దీనిని మీ యొక్క చేతిరుమాలులో, లేక చొక్కామీద వేయించికొనిన 2 రోజులయినను వాసన మానవు. ఇందులో ఆల్కహోలు, సారాయం మొదలగు నవేమియు కలుపలేదు. ఈ సెంటు బహురమ్యమైన చిన్నపెట్టెలో చిన్న అద్దము మూదితోటి సొగసైన బుడ్డిలో ప్యాకుచేసియుండుటవల్ల క్రిందపడినను విరిగిపోవుటకున్ను వీలుపడదు. ట్రావిలింగు చేయునప్పుడు సదా జేబులోనే వుంచుకొనవచ్చును.

ఒక డ్రాం ధర 1-0-0. అర డ్రాం 0-10-0.

## 130 సామానులు అణగిన పెట్టె

దీని వెల
రు. 2-12-0



దీని వెల
రు. 2-12-0

సామానుల జాపితా:— 18 క్యారట్టు గోల్డుపాలీగల అందమయిన పౌంటన్ పేనా 1, ఇమిటేషన్ రవవుంగరాలు 2, షరటు గుండీలు 12, రవ్వలు పెట్టిన బ్రూచ్ 1, జపాన్ నూతనబొమ్మలు 6, అందమైన ముఖముచూచు అద్దము 1, దంతపు దువ్వెన 1, మడతకత్తి 1, అందమయిన సాదా కత్తి 1, కాంబినేషను నూతన బీగపు వుంగరమున్ను గొలుసున్ను 1, మేలయిన పెన్సిలు 12, పెన్సిలు మూతక్లిప్‌తోటి 1, పెన్ హోల్డరులు 6, మేలయిన నిబ్బులు 12, మనిపర్సు 1, ఇంకిబుడ్డి 1, ఇంకిమాత్రలు 12, సెంటుబుడ్డి 1, ట్రాన్స్‌ఫరు పటములు 32, అందమయినసేఫ్టి పిన్నులు 25,

మొత్తం 130 సామానులుగల పెట్టి 1-కి 2-12-0,

# నారాయణ సంజీవి

## తైలము



ఈఅపూర్వమైన తైలముయొక్క ప్రభావమును విశేషించి వ్రాయనలవిగాదు. వేయేల! యీ తైలమును వారమునకు రెండు స్నానములు వంతున 10 స్నానములుచేయువారికి తీరని పైత్యము, పాండు దినములు జెందిన వాతజ్వరములు, 13 విధములజన్ని, గొంతు నరములలో గలుగు వ్యాధులను అస్తివెట్ట, అస్తిజ్వరం, కపాళసూళ, కండ్లమంట, తీట, గజ్జి, నవ్వ, పీనసం, ఒంటితలనొప్పి మొదలగు అనేక వ్యాధులను స్వస్థపఱచిదేహమునకు కాంతియున్ను సౌఖ్యమున్ను జ్ఞాపకశక్తియున్ను యిచ్చి కండ్లకు మంచిప్రకాశము కలుగజేయును.

ఎల్లప్పడు చదువుటయందే మనసుయుంచు ప్లీడర్లు, చదువరులు, విద్యార్థులు విలేజీమునసీపులు, కరణములు, జడ్జీలు వుపాధ్యాయులు మొదలగు యావన్మందిన్ని ఈతైలమును రాచుకొని స్నానముచేసినయెడల వాండ్లకు గలుగు వుష్ణము మైకము, తలచుట్టుట, సోమరితనము, కండ్లమంట ఈ వ్యాధులన్నిటిని ఖడించును.

దీనిధర 15 తులములుగల డబ్బి 1-కి 1-0-0.


# వెంట్రుక లూడ చేయు

## చూర్ణము

ఈచూర్ణము కొంచెంతీసి నీటిలోకలిపి రంగించి రోమములుండుచోటికి పట్టించి 5 నిమిషములుంచి దళసరి కాగితముక్కతోగాని, తాటియాకుతోగాని ఊడ్చితీసినచో మందు పట్టించిన స్థలమున రోమం సులభముగా నూడిపోవును. మంటలు, మాడిపోవుట మున్నగునవి యుండవు. బుడ్డి 1-కి 0-8-0.

సరసిన వెంట్రుకలను

# నలుపుజేయు తైలము




దీనికంటె యెక్కువయగు తైలము యీ భూమండలమున లేదు. ప్రస్తుతము అనేకవిధములుగ తయారు చేయబడి విక్రయించుచున్న కప్పుతైలములు వెంట్రుకలను నలుపుజేయక బెస్తవెంట్రుకలవలె యెరుపుగాను, నలుపుగాను, బూడిదరంగుగాను చేసి వికారము కలిగించుచున్నది. మాయొక్క తైలము నరసినవెంట్రుకలకు పూసిన **5**-నిమిషములలోగా నల్లనివెంట్రుకలవలెజేయును మిగుల కాంతియునిచ్చును. పైజెప్పిన వికారస్వరూపములు వీటియందుండవు. దీని చరిమినతర్వాత ముఖలక్షణమున్నకలుగుటవలన వయోధిక్యము గలవారున్న బాలురవలె కనబడుదురు. ఇదినిజము.

సీసా 1-కి ధర 1-0-0

ఫ్రెంచిదేశపు అందమైన శయ్యాగృహ పటములుగల

# ఫోటో ఆల్బము

స్పెషలుగా ఫ్రాన్సుదేశమందలి చక్కని సుందరీ మణులయొక్క ఫోటోలనుండి తయారు చేయబడినది. పడకటిండ్లలోను, బంగళాలలోను, అలంకారముగా నుంచుకోతగిన పటములివియే. వలపు పుట్టించునట్టి నానావిధములగు పటము లిందులో నున్నవి గనుక శృంగారచేష్టల తెరగుల నీపటముల మూలముగా జూచి యానందించవచ్చును. 12 పటములుగల ఒక అల్బం వెల 1-12-0.



# అయఃతంగ ద్రావకము

భుజ అయః కాంతసంజీవి-యగు ద్రావకంబుగ
భయంబెంతయుగ లేక-పానంబు సేయగు
వయోవంతుఁడై కామ- వాంఛాప్రసక్తిగ
జయంబొందు నిక్కంబు సందేహమేలా

ధాతువృద్ధికి సేవింప దగిన **లోహము** ఇనుము. ఇనుముతిన్న వారికి నఱపు, ముదుసలితనము లేదని అగస్త్యాదులు వచించియున్నారు. దీనిని సేవించుటచే మనుష్యుండిన బలముకన్న విశేష బలము నిచ్చును. ఈ ద్రావకమును కొని సేవించి గుణములను గ్రహింపుడు.

## ద్రావక సేవనముచే గలుగు గుణములు

1. ఉష్ణముచే రాలెడు వెంట్రుకలు పెరుగును, 2. కాలుచేతులు, కండ్లమంటలు పోవును, 3. ముఖమునకు తేజస్సు నిచ్చును, 4. వాతమును ఉష్ణమును పోగొట్టును, 5. కాళ్ళు చేతుల దుర్బలము నణచి నొప్పులను పోగొట్టును, 6. ఆకలిని జీర్ణశక్తిని కలిగించును, 7. సడలిన నరములు బలిష్ఠముగ జేయును, 8. పచ్చ కామిలా, పాండువు, గుల్మము, కాళ్ళుచేతులువాపు, గుండెనొప్పి కలవారు 8-రోజులు సేవించిన జాలును. నెత్తురుపుష్టిలేనివారు 40 రోజులు దీని కొని సేవించిన జాలును. రోగములు పోయి సుఖమును పొందుదురు.

(అర్ధమండలం) 20 రోజులకువచ్చు మందు 1-0-0 (ఒకమండలం) 40 రోజులకువచ్చు మందు **1-12-0**

# కృష్ణసంజీవి




**ఈ** ఔషధము వల్ల కుదురునట్టి వ్యాధులు. తలనొప్పులు, పార్శ్వనొప్పులు, బెణుకు, చిడుములు, గాయములు, వాపులు, దగ్గు, తేలుకాటు వీటి నన్నిటిని కుదుర్చుటకు ఇది దివ్యౌషధము. ఈ మందును నొప్పికలిగియుండుచోట 2 లేక 3 నిముషములు బాగా మర్దనా చేసిన నొప్పులన్నియు మాయమగును. పసి పిల్లలకు కలుగు శైత్య నొప్పులకు సహా దీని వాడవచ్చును. ఇది ఒక్కొక్క కుటుంబములోను, ప్రతి ప్రయాణస్థులచేతిలోను యుండితీర వలయును.

దీని ధర బుడ్డి 1-కి 0-8-0, 12 బుడ్లు 5-0-0.

# "జిక్యూర్" అను మేహ తెలుపును

మూడు దినములలో నయముచేయును.

వేశ్యలతోడను, రోగులతోడను, అనేకస్త్రీలతోడను, సంసర్గము చేయుటవల్లను, యెల్లప్పుడును కామోపభోగమునందే యిచ్ఛగల వారగుట చేతను, అట్టివారికి అత్యుష్ణముచేత మేహరోగము, సవాయిపుండ్లు, ఒరిశె గడ్డలు, తెలుపు, పసుపు, పచ్చ మున్నగు నానా విధ రోగములు గల్గుచున్నవి. వాటిలో ముఖ్యముగా ప్రమేహము మూత్రకృచ్ఛ్రము, మూత్రనాళమందు మంటలు, తెలుపు వ్యాధి, బట్టంటు మున్నగు క్రూరమగు వ్యాధులకు యిది మిక్కిలి అనుకూలమైన మందనుట నిశ్చయము. ఇందు విరేచనము కలుగజేయునట్టి గుణములేదు. పథ్యములేదు. దీనిని ఉపయోగించు పద్ధతి మందుతోటి నంపబడును. బుడ్డి 1-కి 1-0-0

## ధనలక్ష్మీ కంపెని, సౌకార్ పేట, మదరాసు.

ఆనేకులచేత యోగ్యతాపత్రములు పొందిన రిజిష్టర్డు ట్రేడుమార్కుగల


వెంట్రుకలు పెరుగు

# శకుంతలా పరిమళ తైలము



ఈ తైలములోగల రమణీయమగు వాసన చెప్ప నలవిగాదు. తలకు చరిమిదువ్వుకొనిన ఇరుగు పొరుగు ఇండ్లకుకూడా వాసన ఘుమాయించును. వెంట్రుకలనుచక్కగ పెరుగనిచ్చును మెదడువకు చలవకలుగనిచ్చును. కండ్లకు చల్లదనమునిచ్చును, మెదడు యందుండు రోగములను శుభ్రముగా నివారించి కంటి యందు నీరుకారడం, తలలోనుండు కురుపులు, వెంట్రుకలు పగులుట, మయకం, తలత్రిప్పట, దేహమునందు తీట, గజ్జి, నవ్వ, చమటగబ్బు, కలబందకంపు, మనోవ్యాకూలం, జ్ఞాపకమరుపు మొదలగునవి పోగొట్టి జ్ఞాపకశక్తి కలుగఁజేయును. ముఖమునకు తేజస్సునిచ్చును. ప్రస్తుతము కొందరు వుపయోగములేని చమురును, లేనిపోని వర్ణనల వర్ణించి పెట్టలేని పేరుబెట్టి అనేక విధములుగా పత్రికలు ముద్రించి ప్రచురించుచున్నారు. అటువంటి డాంభీకపుమాటలనునమ్మి మోసపోవలదు. కొందరు మమ్ముల ప్రొత్సాహపరచినందున ఈ చమురు అనేకవనమూలికల రసములతోను మనోహరమగు వాసనద్రవ్యములును చేర్చితయారు చేయించి వేలకొలది సీసాలు విక్రయించి అనేక యోగ్యతాపత్రములను పొందియున్నాము. ఒకసీసాకొని పరీక్షించిచూచిన నిజము తెలియును. 5 తులములు సీసా 1-కి 0-12-0.

# ఉదరక్రిమి సంహారబిళ్ళలు



ఈ బిళ్ళలో ఒక సంవత్సరపు శిశువులకు అర్ధబిళ్ళయును, ఇతరులకు ఒకటి లేక రెండుబిళ్ళలు చొప్పునను యిచ్చినయెడల కడుపులోనుండుచిరుపురుగులును ఏలికపాములును సునాయాసముగా బయలుపడును.

8-బిళ్ళలు 0-6-0

# కుండలాది తైలము



చెవిలో చీముకారుట చెవిలోఘోష చెవిపోట్లు పైత్యంయివితీరును డైరక్షన్ నోటీసులో చెప్పినట్లు రెండుపూటలును రెండు మూడుబొట్లవంతున చెవిలోవిడిచి 2 నిమిషముల పిదప వంచి వేయవలయును.

ఒక ఔన్సు సీసా 1-కి 0-4-0

# నేత్రరోగనివారని తైలము



ఈ తైలము ప్రతిదినము వుదయం కన్నులకు వుపయోగించిన యెడల కన్నునొప్పి, పోట్లు, మూతపడుట, నీరు కమ్ముట, మబ్బుగా నుండుట, కన్నుమంటలు నేత్రవాపులు మొదలయిన వ్యాధులను హరించును. ఈతైలము వుపయోగించుతూ వచ్చినను నేత్రములకు చేడుపు లేక సులోచనము వేయక్కే ఉండవచ్చును. డబ్బి 1-కి 0-8-0.



## వెంట్రుకలు పెరుగు

## సువాసన చుక్కలు

ఇవి మంచినూనెయందుగా లేక టెంకాయనూనె యందుగాని కలిపి ప్రతిదినము కురులకు రాసుకువచ్చినను కురులు మర్రి వూడలవలె పెరుగును ఇవి చరుముతూవచ్చిన పేనులు, చుండు ఇవి అన్నియు చేరక కురుపులురాక మెదడునకు బలముకలిగించును.

బుడ్డి 1-కి 12 అణాలు.

## నీలగిరి యూక్లిప్స్ ఆయిల్



ప్రసిద్ధి కెందిన ఒక అనుభవ వయిద్యునివలన ఈ తైలము కనిపెట్టబడినది. ఇది వాంతిభేది, ప్లేగువ్యాధి, తేలు మొదలైన విషజంతువులకాటు, కత్తి వగైరాలతో నరుకుగాయములు, నరములు, సులుకు, వేడినీళ్లుతగిలి కొదిరిన బొబ్బలు, చితికిన బొబ్బలు, ఇంఫ్లూయంజా, మలేరియా, సకలవిధ జ్వరములు, దగ్గు, కక్కువాయి దగ్గు, వాయువు, పల్లుపోట్లు, పండ్లునొప్పి, తలనొప్పి, ఒంటి తలనొప్పి, కన్ను మంటలు మొదలయిన వ్యాధులను ఖండించ దగిన ఈ దివ్యౌషధమును ఒకరుకొని ఉపయోగించిన మరొకరున్ను మిమ్ముల పలుమారు నడుగుదురు.

ఒకఅవున్సు బుడ్డి 1-కి 0-4-0, డజను 1-కి 2-8-0.

## మిన్సారం అను స్కాంతవుంగరము



ఈ వుంగరమున యుండు స్కాంతశక్తి యెప్పటికైనను చెడదు. ఈ వుంగరము వున్నంతవరకు వాటియందుగల శక్తి మారదు. ఇవి బాల బాలికలు, స్త్రీ పురుషులు ఉపయోగించవచ్చును.

ఇది అనేకలోహములనుస్కాంతశక్తియు చేర్చబడియున్నది. చూచుటకు బహుఅందముగాను వినోదముగాను నుండును. ఈవుంగరము వ్రేలియందు వేసుకొన్నంతమాత్రమున వాటియందుండు స్కాంతశక్తి వ్రేలిమూలకముగా దేహమంతయు వ్యాపించి దేహమునకు బలమిచ్చునదేగాక దేహమునందుండు వ్యాధులను పోగొట్టి ఆరోగ్యవంతులుగ జేయడంగాక యితర వ్యాధులను దగ్గరకు చేరనియదు.

### ఉపయోగించుపద్ధతి

ఈ వుంగరమైనది రాత్రికాలమున ధరించుకొనినను అంటువ్యాధులు, జ్వరము, వాతిభేది, గుండెనొప్పి, ఇంఫ్లూయంజా, క్షయము, కుష్టము మొదలైన వ్యాధులను చేరనివ్వక చేయించును. అందువలన పిన్నలు పెద్దలు కూడ వుపయోగించు కొనవచ్చును.

ఈ స్కాంత శక్తి వుంగరమును ఒకరు వుపయోగించిన వుంగరమును మరొకరు వుపయోగించుకొనకూడదు. వుంగరం 1-కి 1-8-0, వుంగరములు 3-కి 3-12-0.



## కాఫ్ కియూర్ అను క్షయహారి

ఈ మందు పుచ్చుకొనిన కఫదగ్గు, ఈడుపు దగ్గ, శ్వాసదగ్గు, క్షయదగ్గు, దగ్గుటవలన కలుగు గొంతు మంట, గొంతు కరకరపు, నిద్రలేకపోవుట, సీతలమైన వస్తువులను బుజించుట వలన కలుగు దగ్గు మొదలగు దగ్గులను కండించి కఫమును బయటికి వచ్చునట్లు జేయును. 4 దినములలోనే దీని గుణము తెలియగలదు.

ధర బుడ్డి 1-కి 1-0-0.

## దేవదారి సత్తునూనె



ఈ మహా దేవదారి నూనె అనేక వనమూలికల సరములు, మేలైన దేవదారిసత్తు, ఆవుపాలు మొదలగు యనేక సామానులుచేర్చి తయారుచేయబడినది.

ఈ నూనె వారమునకు రెండు మారులు శిరమున రాసుకొని తలఅంటు స్నానము చేస్తే కన్ను మంటలు, కంటిలో నీరు కారుట, చెవిలో పోట్లు, తలబారం, మెదురు ఉష్ణము, ఒంటితల నొప్పి, సాలేస్వరం, పైత్యపాండు, పచ్చకామాల. హస్తిజ్వరము, నాలుక యెండిపోవుట, కాళ్లు చేతులు మంటలు, శరీరము రము తెలుపగుట మొదలగు మేహా రోగములను నివారించును. ఈ నూనె తలకు రాస్తూ వచ్చుటవలన వెంట్రుకలు నల్లగాను నిడుపుగా పెరుగును వెంట్రుకలు కొనబగులుట, రాలుట మొదలగున్నమానును, శరీరము పరిమళముగా నుండును. తలఅంటుస్నానము చేసిన దినమున సీతలమైన వస్తువులు బుజించకూడదు. పగటి నిద్ర, స్త్రీ సంభోగము మొదలగునవి పనికిరావు. ధర ఒక సేరు నూనె డబ్బి 1-కి రూ 1-12-0.

అర, సేరు ,, ,, 1-0-0.

## సర్వమేహ నివారని ద్రావకము

ఈ ప్రసిద్ధిచెందిన ద్రావకము, వుదయము సందాల రెండుపూటలు చొప్పున 10 దినములు పుచ్చుకొనిన బహుదినములుగా దేహములో యిమిడియుండు మేహారోగములు, మేహవాయువు, ధనుర్ వాతము, కాళ్లుపట్లు మేహము వల్ల కలుగు రణములు, పగల్లు, గ్రంధి మొదలగు వ్యాధులను కుదుర్చును. కటినపత్యములేదు. పాలు పెరుగు మొదలగునవన్నియు భుజించవచ్చును, విరేచనము, బలహీనము, ఆయాసము మొదలైనవి కలిగించక సుఖముగా వ్యాధినిఖండించును. ధర సీసా 1-కి 1-8-0.




గమనింపుడు! స్త్రీల పాలిటి వరప్రసాదము!! కొని పరీక్షించుడు!!!

## పుత్రసంతాన సంజీవినూనె

స్త్రీల యొక్క గర్భమున పురుగులుచేరి ఇంద్రియమును నాశపరచుటచేతను పదేపదే భోగేచ్ఛచేయుటవలనను గర్భగోళమునందు కండపెరిగి రక్తగడ్డయున్నను, వాయువు, పైత్యము చేరినను స్త్రీలకు గర్భము నిలువదు. అట్టివారు యీ నూనెను ఉదయం సాయంకాలములందు 1 లేక 3 దమ్మిడీలు తూనిక చొప్పున 15 రోజులు గవించినచో గర్భగోళనమున నుండు ఆరువిధములగు రోగములను నివర్తించి వెంటనే గర్భము నిలుచునటులు జేయును. ధర 1-కి 2-0-0.

## మన్మథ స్తంభన మాత్రలు



స్నేహితులారా! అనేకుల నేక రకములుగా తయారుచేసి అనేక పేర్లు కల్పించి పంపుచుండు మాత్రలను మీరు చవిచూచియే యుందురు. అయితే గుణమును మాత్రము మీరెరిగియుండరనుట నిశ్చయము. మాయొక్క స్తంభనమాత్రలట్టివి కావు. ఈమాత్రలలో నొకటి సాయంకాలము ఆరుగంటలకు నోటవేసుకొని మ్రింగి తర్వాత పాలు తాంబూలము వీటిని పుచ్చుకొన్న పిదప ప్రవర్తించి చూచినచో మహత్తయిన సుఖానందమును పొందగలరు. అనుభవించి చూచినవారికే దీని తత్త్వము తెలియును. ఈ మాత్రలను డైరెక్షనులో చెప్పినమేరకు 10 రోజులు సేవించిరేని పురుష సింహమువలె బలము, తామరపుష్పమువంటి ముఖకాంతియు, శౌర్యము, ధైర్యమున్ను కలుగును. పలుచబడిన యింద్రియమును గట్టిపరచుటకు దీనివంటిది వేరెందును లేదు. ఉపయోగించు విధము మందుతో కూడా పంపబడును. వెంటనే వ్రాయుడు. డబ్బి 1-కి 2-0-0.



## పురుషులు ఉపయోగించు రబ్బరుసాధనము


ఇదియొక అద్భుతమైన గొట్టము. పురుషులు సంభోగకాలమం దుపయోగించుటకై ప్రత్యేకముగా తయారుచేయబడినది. స్త్రీలకుండు అంటువ్యాధులను పొందకుండ అడ్డగించుటకు యీ సాధనముకంటె వేరేదియు ఉపాయము లేదు. దీనిని అందరునుపయోగించ వచ్చును. దీనివలన కీడేమియు గలుగదు.

ధర 1-కి 1-0-0.

## స్త్రీలు ఉపయోగింపదగిన సాధనము

శాస్త్ర పరిశీలన మొనర్చి గర్భనిరోధమున కిదియే యని తెలుసుకొనబడిన సాధన మిదియొకటియే. మేలైన రబ్బరుతో తయారు చేయబడినది. పట్టుదారముతో కూడ పంపబడును. పై చెప్పిన సాధనము నెట్లు వాడవలయునో ఆవిధానమును తెలుపునట్టి కాగితమును కూడ పంపెదము. పాశ్చాత్యులీగొట్టమునే ఉపయోగించుచున్నారు. ధర 1-కి 2-8-0.

## కస్తూరి మాత్రలు




శరీరములో ఏయొక్క వ్యాధి కలుగకుండ యుండ కోరువారు, ప్రతిదినము భోజనానంతరము తాంబూలముతో గాని లేక ఉత్తినేగాని, ఈ మాత్రను సేవించుతూ వచ్చినట్లయితే, పడ్లనొప్పులు, అజీర్ణము, పైత్యవాయువు, జలదోషము, మొదలగు వ్యాధులను ఖండించును. జీర్ణశక్తి గలిగించి నోటియందున్న దుర్వాసన, కోటిపుండ్లను పోగొట్టును, గర్భిణీస్త్రీలు ఈమాత్రను సేవించిన ప్రసవకాలమందు గలుగు సీతలం, జన్ని, సైత్యం మొదలగువ్యాధులనుండి తప్పించుకొనవచ్చును.

పిల్లలనుండి పండు ముసలివాండ్రకును గలుగు కఫం, దగ్గు, కొంతులో గురగురపులు, జ్వరం, తలలో భారం, మొదలగు వ్యాధులకు వయస్సుకు తగినట్లు 1 మొదలు 4 మాత్రలు వరకు ఇచ్చిన గుణము కలుగును.

ధర బుడ్డి 1-కి 0-12-0.

# రాత్రివేళలో గంటచూచె రిస్టులెటు

# ముంజేతి గడియారము




రాత్రివేళలో గంటనుచూచుటకు ఈ గడియారమునకు దీపము వెలుతురు లేకనే గంటచూడ వచ్చును రేడియం అను యొక విధమైన వస్తువును అంకెలయందును ముల్లుయందును చేర్చి యుండుట వల్ల రాత్రివేళలో గంటలు చక్కగా నగుపడును. ఎంత చీకటిగానుండునో అంత బాగుగా అంకెలు కనబడును. రౌండు, లేక 4, 6, 8 మూలలు గలది నిక్కెల్ రేడియంవాచి తోలుబట్టతో 7-0-0.

,, బంగారుగిల్టు రేడియంవాచి ,, 8-0-0.

# రోల్డు గోల్డు ప్లేటు న్యూమాడల్

# ముంజేతి గడియారము




ఇందులో కనబరచిన రకములలో యేరకపు గడియారము కావలయునంటేను ఆరకము పంపెదము. ఒక్కొక్కటి మిక్కిలి సొంపుగా నుండును. దృఢమైనవి. చేతిపై ధరించునప్పుడు బంగారు నగను ధరించుకొని నటులుండును. ఇందలి ప్రతి వాచీకిన్ని రోల్డు గోల్డు ప్లేటు గల చెయిను ఉచితముగా పంపబడును.

ధర 4-15-0. తపాలఖర్చులు ప్రత్యేకము.

# 15 కెంపులు చెక్కిన రేడియం వెండి

# లీవరు గడియారము



ఇదిమిక్కిలి మేలైన లీవరు గడియారము, ఇందులో 15 కెంపులు చెక్కియుండుటవల్ల చాలదినములవరకు బాగుగా పనిచేయును. చీకటి పూట గంటను చూచుకొనుటకు రేడియం అను వస్తువును అమర్చబడియున్నది. సరియైన వేళలు చూపతగిన యెనామల్ డయలుగల లీవరు పనితనముగలిగి చాల బలమైనది. అందము గల్గినది.

| | |
|---|---|
| ఎనిమిది దినములకు బీగముయిచ్చు నిక్కలు రిస్టువాచ్ | 18-0-0. |
| ,, రేడియం ,, | 19-0-0. |
| ,, వెండికేసు సాదావాచి | 20-0-0. |

**వీటికి 8 రూపాయిలు అడ్వాన్సు ముందుగా పంపవలయును.**

# రతిమన్మథులవలె మీరుకూడ యేల సుఖముగ జీవింపరాదు?

## శాస్త్రానుకూలమగు సంసార జీవనము

యువతీ యువకుల సౌఖ్యవర్తనా విధానముల నెరుంగవలసిన అవశ్యకత యెంతేని గలదు.

రహస్యముల పేటిక! నవీన కామ కళానిధి.

పూర్వకాలమందు అంతఃపురమందలి రాజపుత్రస్త్రీలు కామశాస్త్రమును క్షుణ్ణముగ పఠించుచుండెడివారు. అట్లులే రాచయువకులుకూడ కామకళ నెరిగియుండెడివారు. అందువలననే ఆకాలపు యువతీ యువకులు సౌఖ్యప్రదమగు సక్రమ శయ్యోగృహవర్తనా రహస్యముల నెరింగి చక్కగ వర్తించుచుండెడివారు. దానిమూలమున ఆదినములందు సంతృప్తి జీవితముండెడిది, నాడు అట్టి గ్రంథములందలి విషయములను స్వానుభవమునకు తెచ్చుకొనిన స్త్రీ పురుషులుండెడివారు. వారిశాస్త్రవ్యాప్తమునకు పాటువడెడువారు.

నేడట్టి ప్రత్యేకకృషి యొనర్చిన స్త్రీలుగాని పురుషులుకాని కానవచ్చుటలేదు. నాటి తాళపత్రగ్రంథములు కూడ యే మారుమూల రాజస్థానములందో చిక్కువడియున్నది, జనుల అందుబాటులో లేవు,

కాన యిటీవలనే మేముకొంత వ్యయ ప్రయాసలకు లోనై కామశాస్త్ర సంబంధమగు విషయముల నన్నింటిని సేకరించి వాటికి కాలానుగుణ్యముగ జతచేయ వలసిన నూతనాంశములను జతచేసి చిత్రపటములుచేర్చి,

# సతీపతికుతూహల రహస్యములు.

అను పేర ప్రచురించియున్నారము. యీ గ్రంథమందు యిరువది మూడు విపులప్రకరణములున్నవి. ఈ పెద్దగ్రంథమందు యువతీ।యువకులందలి జాతులు, లక్షణములు, ఆచారములు, వర్తనా విధానములు, వారు వారు వాంఛించు సౌఖ్యమార్గములు మున్నగు నవన్నియు చక్కగ పొందుపరుపబడియున్నవి. ।నాయికా నాయకులు వారి నారి ప్రధానోద్దేశములు, వివాహ విధానములు, శయ్యలు, వాటియందలి స్త్రీ పురుష వర్తనలు, యువతీ యువకులకు ప్రేమ యెట్లు వెలయగలదు? అనుకూల వర్తనమును గలిగి దంపతులు సుఖించుటెట్లు బంధనలయొక్క యవసరము మున్నగువిషయములన్నియు యీ గ్రంథనుందు పొందుపరుప బడియున్నవి. కనుక యీ సతీ పతి కుతూహల రహస్యములను కొని చదువవలయును. ముద్దులొరుకు రీతి ముచ్చటగ ముద్రింపబడిన యీ పెద్దగ్రంథమును ప్రతి యువతీ యువకుడు కొనితీరవలయును.

గ్రంథము వెల 1 కి రూ. 2. పోస్టుకర్చు అ. 7.

ఆనందబోధిని చందాదారులకు రు. 1-10-0 పోస్టుఖర్చు ప్రత్యేకము.

రెండు గ్రంథములు ఒకేవకారు కొనుచో పోస్టుఖర్చులను మేమే భరింతుము.

ఆపదనుండి రక్షించునది!

అందరిని యాదరించునది!!

సుప్రసిద్ధ ద్రవిడ గ్రంథకర్తయగు దూశి రాజగోపాల భూపతిగారి గ్రంథమున కనువాదము. డెమ్మి 250 పేజీలుగలది. 16 చిత్రపటములతో గూడినది. దళసరి కాగితములపై అచ్చువేయబడి అందముగ బైండుచేయబడినది.

వెల రు. **1–4–0.** ఆనందబోధిని చందాదారులకు రు. **1–0–0.**

పోస్టుఖర్చు ప్రత్యేకము.

# మతివంచన దీపిక.

ముఖ్యముగా గమనించ వలసిన విషయములు.

ధర్మదేవతయు, సత్యదేవతయు తలవిరబోసి నాట్యము చేసిన పుణ్యభూమియగు మన భరతఖండమున, కలిప్రవేశమునుండియు ప్రజలు ప్రకృతికి లోనై ధర్మచింతనుండి తప్పి యధర్మ చింతకు వశులై యల్లలాడుచున్నారు, దాని ఫలితముగ దేశమున క్షామదేవతయు, ప్రజలకు సోమరితనమును తాండవమాడుచున్నది, ఇట్టిస్థితికి దేశము పాల్పడుట వలన, వంచన, అబద్ధము, పంచమహా పాతకములు, కనివిని యెఱుగని విధములగు మోసములు, దినెదినే క్రొత్త మాదిరీలుగ పరిణమించు వ్యాపారమున మోసము, వ్యవసాయమున మోసము, వేడుకలలోను మోసము, వైద్య మాంత్రీకమున వంచన, జ్యోతిషమునను మోసము, హోటళ్ళలోను మోసము, రైలులోను మోసము, స్టీమరులోను మోసము, నీతిసభలలోను మోసము, దేశసేవలోను మోసము, దేవాలయములలో మోసము తటాకములలో మోసము, ఇటుల ప్రజలు ప్రవేశించు చోటెల్ల మోసములుగనే కనబడుచున్నది. ప్రపంచమంతయు నిటులే మోసమయముగ నుండుటచే, నిర్వచకులగువారు ఇట్టి మోసముల జిక్కి పరితపించుచున్నారు. కావున నామోసములకు వశులు కాకుండుట కీగ్రంథములో 121 మోసములు మిక్కిలి సాధనభూతముగ నుండునటుల వ్రాయు మోసకార్యము లెటుల జరుగుచున్నదనియు దాని యాంతర్య రహస్యములు వీగ్రంథమున వివరముగ వ్రాయబడియున్నది. దీనిని చదువుట వలన వంచకుల మాయాజాలములనుండి తప్పి యన్నిటను జాగ్రతగలిగి యుందురనుట నిశ్చయము. మోసములకు జిక్కి చేతిద్రవ్యమును దారబోసికొనక సమర్థులై యుండుటకిది మార్గము తప్పక జూపును. ఇదిగాక ద్రవిడభాషలో నప్పటికే మూడు ముద్రణలు అయిపోయి నాలుగవ ముద్రణ జరుగుచున్నవి.

ఆంధ్రము చదువు ఆంధ్రసోదరుడా!

## నీయంత నీవే ఇంగ్లీషు నేర్చుకొన నిచ్ఛగలదా?

అటులైన నేడే ప్రారంభింపుము.

ఆంగ్లభాష యీ దినములం దందరికిని అవసరమై యున్నది, అట్టియవసరమున అందఱును యీ భాషా పరిచయమును గలిగించుకొన వలయును, చిన్నతనమున అవకాశములు లేమిచే ఒక ఆంధ్రము నే చదువుకొని తమతమ పనులను సాగించుకొనుచుండు స్త్రీ పురుషులు నేడు స్వయముగ యింటియొద్ద చాల సులభముగ ఆంగ్ల భాషను నేర్చుకొనుట కవకాశము కల్పింప బడినది. ఆంధ్రభాషా పరిచయముగలవారు నూతనమై విపులమైయున్న,

# ఆనంద ఆంగ్ల భాషా బోధిని.




వెంటనే తెప్పించి చదువుకొనవలయును, ఈ యుత్తమ గ్రంథము నిదివరలో వేలకొలది ఆంధ్రము తెలిసిన ఆంధ్రు లుపయోగించి ఇంగ్లీషు భాషను నేర్చుకొని యెక్కువ లాభము సంపాదించు చున్నారు. ఈ గ్రంథమందు అక్షరములు, వాటిఉచ్చారణ, పదములు, వాటిధ్వని, వాక్యములు, వాటి రూపము, వాక్యము నెట్లు సునాయాసముగ వ్రాయుట, ప్రయోగించుట మున్నగు విషయములన్నియు ఆంధ్రమునను, వాటి ముందు ఆంగ్లమునను వ్రాయబడి యున్నవి, ఉపాధ్యాయుడు లేకుండ, ఆ కొరతపాఠకునకు లేకుండ చేయగల దిదియొక్కటియె గ్రంథము.

ఈ గ్రంథసహాయమున ఆంగ్లమును చదువుట, వ్రాయను, సంభాషించుట కొలదిమాసములలోన నేఅల వాటుపడవచ్చును. పదివత్సరముల కాలములో నేర్చుకొను ఇంగ్లీషుభాష ఆరుమాసములలో నేర్చుకొనవచ్చును. ఈ ఉత్తమగ్రంథనుందు ఆంగ్ల కథలు 16 నిండు పేజీలచిత్రములును గలవు. 728 పేజీల యీ బ్రహ్మగ్రంథము తెలుగు తెలిసిన ప్రతి ఆంధ్రుడును చదువవలయును.

పుస్తకము వెల 2 రూపాయిలు. పోస్టేజి 8 అణాలు.

ఆనందబోధిని చందాదారులకు రు. 1-10-0 పోస్టుఖర్చు ప్రత్యేకము.

ఈ పుస్తకము ద్రావిడభాషలో కూడ నున్నది. వెల రు. 2.

“ఆనందబోధిని” ఆఫీస్ పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

అత్యద్భుతములు!　　　అపూర్వములు!!　　　నీతిబోధకములు!!!

# కుటుంబ వినోద కథలు.

దీని వెల]　　ఈ పుస్తకమునందు అణిగియుండెడి 13 అద్భుతకథల సూచిక.　　[రూ. 1-8-0

1. పత్నీధర్మము, 2. ధనము వచ్చినటులేపోవును, తల్లి చేసినమేలు, 4. పైకము పంక్తియందు కులము వెంటయందు, 5. పాత్రమెఱింగి బిచ్చము పెట్టుము, 6. గోత్రమెఱింగి కన్యకనిమ్ము, 7. ప్రేమగల భార్యయుఁ దెలివిలేనిభర్తయు, 8. భర్తను సన్యసింపజేసిన భార్య, 9. భర్తనుజంపిన భార్య, 10. భార్యనుజంపిన భర్త, 11. నవనాగరికత, బాలాంబ చేసిన బహుమోసము, 13. చిత్తమున గిలంగిన చిత్రాంగి లేక కండ్లగప్పెడి కామము.

మిత్రులారా! మన దేశమునందు ప్రతికుటుంబమునందును సోదరుల మూలముననో, జ్ఞాతుల మూలముననో, తల్లి దండ్రుల మూలముననో, పుత్రుల మూలముననో, పుత్రికల మూలముననో, అత్తమామల మూలముననో, అల్లుని మూలముననో, కోడలిమూలముననో, అవ్వమూలముననో, తాతమూలముననో, బంధువులమూలముననో, స్నేహితుల మూలముననో, నౌకరులమూలముననో, మఱి యితరుల మూలముననో, ఎట్టులో ఒకవిధమున మనస్తాపము లేర్పడి కలహములు క్రమక్రమముగా బెరిగి కోర్టులకెక్కునట్లు లేర్పడుటయును, కొట్లుదెబ్బలు, హత్యలు మున్నగు నవమానకరములగు సంభవము లేర్పడుటయు నీకాలమున సర్వసాధారణమైయున్నది. అట్టిఘోరములగు విపత్తులకు లోనైనకుటుంబము లీ “కుటుంబ వినోదకథలు” అను పుస్తకమునుగొని తమ కుటుంబములోనివారి కిచ్చినచో, వారిందలి నీతిబోధకములగు కథలను బఠించి సన్మార్గములనెఱింగి పైగనిన ఘోరవిపత్తులకు బాల్పడక దమజీవితమును నడపుకొన గలుగుదురనుటకు సందియము లేదు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| సకలసర్వగుణ అదృష్టదీపిక 1 భాగం | 0-10-0 | మహామంత్రరహస్యము | 2- 8-0 | రామగురుబోధా మృతసారతత్వ విచారము | 0-12-0 |
| ,, ,, 2-వ భాగం | 0-14-0 | అగస్త్య పంచపక్షుల శాస్త్రము | 1- 8-0 | | |
| పులిప్పాణి వైద్యరహస్యము | 1- 8-0 | పంచపాండవ అజ్ఞాతవాసము | 1- 8-0 | సత్యహరిశ్చంద్ర | 0-12-0 |
| ప్రణచికిత్స | 0- 8-0 | కాశీరామేశ్వర యాత్రాదర్పణము | 0-12-0 | సరస్వతి కళ్యాణపాటలు | 0- 8-0 |

0- 8-0　0-12-0

## మిత్రద్రోహము.

ఇదివఱకిట్టినవల వెలువడలేదు ? ఇది అపరాధాన్వేషకనవల ? తిన్నయింటికి వాసాలెంచు దుష్టునివలె నొకడు స్నేహితునిమూలమున బాగుపడి స్నేహితుడు చెల్లుబడిగల వాడుకాగా తనకాభాగ్యము లభింపకపోయెగదాయని వగచి తాను ఒకతెనుచంపి ఆనేరము నితనిపై మోపుట మొదలగునవి చాలయద్భుతముగను శోకరసపూరితముగా నుండును. సిగరెట్టు మూలమున నిజము బయలుపడుట.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 8 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు రు. 0-6-0 మాత్రమే.

## లీలా లేక సురేంద్ర నగరమణి.

భారతీయులందఱును రాజ భక్తిగలవారనుట కరతలామలకమువంటిది. అట్టి రాజభక్తి యీగ్రంథమున ననేకచోటులఁ గథారూపంబునఁ జూపఁబడియున్నది. "తిన్నయింటి వాసాలెంచుట"యను నార్యోక్తి యీకథలో నచ్చు అంకిరెడ్డి వృత్తాంతమును జక్కఁగా వివరింపఁబడియున్నది. తనకు మేలు చేసినవారికిఁ గీడుచేయ దలంపుగొని యందులకై యీయింటికి రెడ్డిపన్నినకుట్రలు చదువఁజదువ నింపై భయావహంబై యుండును. తనకు ముందు వెనఁకలు దెలియని లీలా మదనమంజరులకు యోగిన చేసిన మహోపకారము అంకిరెడ్డితల దన్నినట్లుండును. "రాజు నాడు వేధించిన దేవుడునిలిచి వేధించును" నీతినిదెలుపు వృత్తాంతముచదివి యెఱుంగఁదగినదేగాని నోటజెప్ప సాధ్యంబుగానిది. "బెదరినవానికి లోకమంతయు పిశాచమయ"మన్నట్లు దైవప్రీతిగా సహాయముచేయవచ్చిన ధరణిరాజును గడ్డిదొంగయని భావించి యవమానకర కార్యంబుల లీలాచేయుట కరుణాశోకరసంబుల కాస్పదంబు. సకలసౌభాగ్యంబుల కాస్పదంబైన దైవవనంబు చూచుటకై లీలా ధరణిరాజులు, మదనమంజరీ మనమోహనులు అంకిరెడ్డి దర్వీకరుఁడు చేసినప్రయత్నములు చదువంజదువ నానందప్రాయమై యుండును. బాలురకు మాతృపితృభక్తియు, స్త్రీలకు పతియందలి ప్రేమయు పురుషులకు రాజవిశ్వాసమును పరిఢిల్లును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 1 0 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-12-0 మాత్రమే.

## యశోదర.

రాజాంతఃపురమునకు వెనుకప్రక్కననుండు తోటలో నొక ముదుసలి యాడుదయు నొకపడుచు నొక పొదరింటఁ గూర్చునియున్నారు. వారందు చోటికే రాజప్రియయు వచ్చుచున్నవారు, ముదుసలిది నిజముగా నాడుదికాదు. అడవేషముఁ దాల్చిన యొక ముసలిజోస్యుఁడు రాజునకు ప్రియుఁడు, అంతఃపురమునందు వారియొద్దనే రాజమర్మంబుల నెఱింగి జోస్యము చెప్పుచుండెడివాడు, పలుదినములదొంగ యొకనాటికిఁజిక్కునని నేటికి వీఁడు రాజునొద్దఁజిక్కును. మిగులసారవంతము చదివినగాని యిందలిరుచి తెలియదు. చక్రవర్తికడను నొకసందేశముగొని యశోధరవచ్చుచుండ ధీరభిలుండను నొక దొంగ ఆమెనెత్తికొనిపోబడెను. దీనిచదివినవారికే నన్నియుఁ జక్కఁగాఁదేటపడును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0-12-0.

ఆనందబోధిని చందాదారులకు 0-10-0 మాత్రమే.

## శ్రీ నానాజీవ వాదకట్టళి

శ్రీ నానాజీవ వాదకట్టళి అను శ్రీ నానాజీవవాద ఏర్పాటు గ్రంథము శ్రీ శేషాద్రి శివులచే వ్రాయబడి శ్రీ చిన్మయానంద స్వాములవారిచే ఆంధ్రీకరింపబడి చిన్నసైజున ముద్రింపబడినవి. ఇందు ప్రకృతిస్వరూపము, జీవుల నిరూపణములు, కర్మంత్రయముల స్వభావములు, తత్వముల క్రియలవిధము మున్నగు విషయములయందు పొందుపరుపబడినవి. చిత్రపటములతో కూడిన ఈగ్రంథమును ఆధ్యాత్మిక చింతనముగల ప్రతియాంధ్రుడును చదువవలయును. వెల 8 అణాలు.

# మాయా రాక్షసుని జయించిన మనోరమ.

ఇందొక పడతి తనపతినిఁగానక యతనికెట్టి విపత్తు మూడినదోయని యెంచి, పురుషవేషంబుధరించి వెదుకఁబోవుటయు, నాయాదేశంబుల ప్రజలకుంగల కష్టంబుల నివర్తింపఁజేయుచు, నచటచట వివాహంబులాడుచు నాకన్నెలకుఁ దగుబుద్ధులంజెప్పి వారిని దనకు సహాయులుగాఁ జేసికొనుచు దనమగని నుంచియుండిన రాక్షసునింజంపి తావివాహం బాడిన కన్యలఁ దనమగనికి బెండ్లిచేయుట మొదలగు మనోహరంబులగు కథలతోనిండి చెవులకింపయి చదువఁ బెంపయియున్నది. పురుషులేగాక స్త్రీలును దీనింగొని చదివిన భర్తలయెడ తమకుండవలసిన భయభక్తులు వలపులు మొదలగునవియెఱుంగనగును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 10 0 తపాలఖర్చులు వేరు

ఆనందబోధిని చందాదారులకు 0-8-0 మాత్రమే.

# సహోదర ప్రేమ

ఇది దొరతనమువారి వలన పాఠశాలలకు అంగీకరింపబడి యున్నది.

ఈ పైపేరునుగల క్రొత్తనవలవంటిదాని నిదివఱకెన్నడును జదివియు వినియునుండరు. ఇందొకడు తనతమ్ముని యాత్మహత్యనుండి తప్పింప నానేరంబు నన్నయే చేసినటుల నిందమోపుట మిగుల పరితాపకరంబుగను నాశ్చర్య జనకంబుగా నుండును తల్లియది సత్యమనినమ్మి పుత్రునిద్వేషించుట యధికపరితాపము నిచ్చును. తమ్ముడుచేసిన నేరంబును దానుజేసినటుల నొప్పుకొనుట కరుణాభరంబై యుండును. అదియిదియనుటెందుకు, ఈకథయందు పితృమాతృభక్తి పుత్రవాత్సల్యము సోదరసౌహార్దము మొదలగు నీతులనుదెలుపుచు రసంబులకాకరమై చదువువారికి వినువారికి నింపును సొంపును గలిగించుచుండును, చదివి యానందించినవారికి నీనవలాయందలి స్వారస్యము తేటపడును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 10 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-8-0 మాత్రమే.

# జగదేకరంభ.

జగదేకరంభయన నీమెయే జగదేకరంభ రంభయన దేహసౌందర్యముచే తెలుగింటివారిని మెప్పించునదిమని యనుకొనకుడు. ఈ పతివ్రతామతల్లి కాకథను జదివిచూడుడు, సౌందర్య మొకటియేగాక సలవిద్యాతారుణ్య సౌజన్య శ్రీబలదాన శౌర్యకరుణాశోభితయై లోకుల నెటుల మెప్పించినదికందురు. అశ్లీల వాక్యంబులచేనిండిన పుస్తకముల మీసోదరీమణులకును భార్యలకిచ్చి యేల మొగము ముడువఁజేసెదరు? ఇందు నెట్టియశ్లీల భయములుండదు కథానాయకి పంచముఖ రాక్షసుని మాయోపాయము చేసి జంపుట చదువ జదువ మనోహరము. మనోరమ కథవలెనే యిందు నొకకథకు సాటిగాజెప్ప నుపకథలనేకముగలవు ప్రతికథయందును ఆనందముయాథస చుండును. చదువు వారలకేగాని ఇతరలకు పట్టిడుము పట్టుపడనిదగుటచేత గ్రంథమునుకొని చదివి యానంపుడు.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 10 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-8-0 మాత్రమే.

# అత్తల యార్భాటమున కోర్వని కోడండ్ర ప్రలాపము

ఈ పుస్తకమును నత్తలగువారలు అర్భాటంబులమాని తమకోడండ్రను కూతుండ్రవలె భావించి వారికి వలయునవి సమకూర్తురను తలంపుతో వెలియిడనుంకించితిమి. దీనియందు అత్తలైనవారలు తమకోడండ్రను యేరీతిని శేపుకొనితిందురో యాపతుద్ధ అన్నియు నెనిమిది గోడండ్ర సంవాదములో ముగింపఁబడియున్నది. ఈ పుస్తకము మాత్రము కోరువారు వాటిధరతోటి అర్ధణాబిళ్ళ పంపవలయును. వెల అ.2.

# ఐరోపాఖండ యుద్ధ చరిత్రము.

**గతించిన 8 సం॥ ఐరోపాఖండమున** జరిగిన ఘోరయుద్ధమును గురించిన చరిత్రమంతయు నొకటి యువదలక ఆరంభము మొదలు ముగియునంత వఱకును గొప్పపుస్తకరూపముగ వ్రాసి యెన్నటికి నుపయోగించునటులఁ బ్రకటించియున్నాము. ఈ మహాసంగ్రామములకు కారణములు, గతించిన 100 యేండ్లనుండి బహువిధంబుల నేర్పడుచుండినవి. ఐరోపియా చరిత్రముల నుండియు, ఐరోపియా పత్రికలనుండియు నాకారణంబుల గైకొని విస్తరించి వ్రాసి యుద్ధముచేయు విధాయకంబులను యుద్ధమునందు నడచుకొనఁదగిన ప్రవర్తనలను వివరించి «ఐరోపాఖండ యుద్ధచరిత్రము» అనుపేర వెలియిడియున్నాము ఐరోపా ఖండమునందలి రాజాంగవిషయంబుల సులభముగ నెఱింగికొనుటకు ఈగ్రంథము పెద్దచరిత్రముగను, ముఖ్యాధారముగను పనికివచ్చు నటుల తేటతెనుగున వ్రాయబడియున్నది. యుద్ధమున వాడుకొను ఆయుధములును, వాని నిర్మాణములును అనేక చిత్రపటములచేఁ జక్కగాఁ దెలియునటులఁ జూపబడియున్నది. చిత్రపటములనగా ఫోటోయెత్తి దానినుండి సిద్ధపఱుపఁబడిన అఫ్టోన్ పటములు. ఈ యుద్ధచరిత్రమునకనియే మేలైనవిగా దాదాపు 100 పటములు గలవు.

**గ్లేసుకాగితములలో ముద్రించినది 1, 2 భాగములు రూ. 1-0-0. తపాలఖర్చులు వేరు.**

ఆనందబోధిని చందాదారులకు 0-12-0 మాత్రమే.

# సహదేవశాస్త్రము.

వెల 2 అణాలు.

గొడ్లకు చికిత్సచేయు గ్రంథము. పద్యమునకు తాత్పర్యము.

ఈ గ్రంథమున ఇదివరకు పద్యములు మాత్రముండునది. అవి తప్పుల తడకలై చదువుట కసాధ్యమై కండ్లకు తెలియని అక్షరములతో ముద్రించి యుండెను. ఆతప్పులుగల పద్యములును చదివి ఒక అర్థమునకు మరొక అర్థము జేయునట్లుండెను. అట్టిలోపములను నివారించి పద్యములను చక్కగ సవరించి వాటికి తగిన అర్థములతో తాత్పర్యము వ్రాయబడియున్నది. వీటిని చదివి పశువులకుగల రోగములను గుర్తెరిగి రోగమునకు తగినట్లు ఔషధముల నివ్వవచ్చును. ఔషధములు తయారుచేయు విధముకూడ చక్కగా వ్రాయబడియున్నవి.

# హస్తరేఖాశాస్త్రము



విశదముగా తెలియగల 300 చిత్రములతోగూడి స్త్రీ, బాలురు సైతము చదువుట కనుకూలించు తేటతెల్లంబగు నాంధ్ర వచనరూపమగు నీగ్రంథముచేత ఆయుస్సు, వివాహలాభము, గుణము, భక్తి, బుద్ధి, అదృష్టము, సంతానము, లౌకిక సుఖము, వ్యాజ్యము, శక్తి ఐశ్వర్యము, గండము, జయము, వ్యాధి, ఋణము, అపాయము, మోసము, జ్ఞానము, దుఃఖము, కార్యసిద్ధి, దయ, మరణము మొదలగు ననేకవిషయములను సులభముగా దెలిసికొనవచ్చును. ఇంకను, విధిప్రేరణము, జీవిత రహస్యములను తెలియఁజేయుటకై గల్గుసాధనంబులన్నింటిలోను యిది యగ్రస్థానంబును వహించియున్నది. భూత భవిష్య ద్వర్తమానంబులని చెప్పబడు త్రికాల వృత్తాంతంబులను దెలియుటకు ఈ గ్రంథము కల్పవృక్షము వంటిదని దీని నామాగ్రము ఒక్కమాఱు చదువువారే చెప్పసాహసింతురనుట నెంతయు సందియంబులేదు. దీని వెల 2-0-0.


| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| అహల్య | 1 | 0 | 0 | శ్రీకృష్ణమిశ్రీయ దశాసూక్తి నిర్ణయము | 1 | 8 | 0 |
| పంచపాండవుల వనవాసము | 0 | 8 | 0 | నవనీతారిష్టము | 0 | 8 | 0 |
| దాంపత్య రహస్యములు | 1 | 0 | 0 | సహస్రశిరచ్ఛేద అపూర్వ చింతామణి 2-వ భాగము | 2 | 0 | 0 |
| శ్రీరామ అశ్వమేధయాగము కాలికోబయిండు | 2 | 8 | 0 | సుజ్ఞానరత్నావళి | 0 | 8 | 0 |

| | |
|---|---|
| జ్ఞానప్రదీపిక అను మలయాళప్రశ్నలు. | 1-8-0 |
| ,, గ్లేసు కాలికో | 2-0-0 |
| పడకటింటి రహస్యాలు | 1-0-0 |
| ,, గ్లేసు. | 1-8-0 |
| ,, లండన్ రాయల్ ఎడిషన్ | 2-0-0 |
| సమ్మోహనశాస్త్రము అందు అదృష్టరాజము (ప్రాక్టికల్ మెస్మరిసమ్ అండు హిప్నాటిసమ్) గ్లేసు | 1-8-0 |
| ఇందుకు అభ్యాసనాచక్రము | 0-4-0 |
| శ్రీ సీతారామాంజనేయ సంవాదము | |
| టీకాతాత్పర్య విశేషార్థ సహితము | 3-3-9 |
| ,, కాలికో | 3-0-0 |
| ,, గ్లేసు కాలికో | 8-8-0 |
| రసయోగ రత్నాకరము, తాత్పర్య సహితం | 0-12-0 |
| ,, గ్లేసు | 1-0-0 |
| ,, గ్లేసు కాలికోబయిండు | 1-4-0 |
| వైద్యవిధానము గ్లేసు | 0-8-0 |
| ,, కాలికో బైయిండు | 0-12-0 |
| షడ్రుతు పాక రత్నావళి గ్లేసు | 0-6-0 |
| సుశ్రుత శారీరస్థానము పటములతో చిన్న సైజా గ్లేసు కాలికోబయిండు | 2-8-0 |
| నాడీ నిదానము | 0-3-0 |
| అనుపమానమంజరి గ్లేసు | 0-8-0 |
| సర్పశాస్త్రము గ్లేసు | 0-8-0 |
| బృహజ్జాతకము క్రొత్త కూర్పు | 1-8-0 |
| ,, గ్లేసు చక్కని కాలికో బయిండు | 2-0-0 |
| సుశీల మైనావతి అను పతివ్రతా శిరోమణి యొక్క కథ. | 0-8-0 |
| శ్రీబాలవైద్యసుధాబ్ధి | 2-8-0 |
| పుట్టుమచ్చలఫలము | 0-2-0 |
| కాలగుణాదర్శనము అను శ్రీతిరుపతి వేంకటేశ్వర శతకము | 0-2-0 |
| కన్యకాంబా తారావళి ఇందు భక్తిరసమైన పద్యములు గలవు. | 0-2-0 |
| ఆంగ్లేయ ఔషధయోగములు | 0-12-0 |
| మనోవశ్యతత్వశాస్త్రము (హిప్నాటిసమ్) | 0-5-0 |
| శివస్తోత్రామృతము | 0-4-0 |
| వికటకథా నీతి ప్రవాసనము | 0-6-0 |

| | |
|---|---|
| కపట వేశ్యానాటకము-యక్షగానము | 0-10-0 |
| బాణాసుర యుద్ధము, పదము | 0-12-0 |
| జగత్ప్రసిద్ధమగు కల్కిపురాణము | 0-12-0 |
| ,, గ్లేసు | 1-0-0 |
| అష్టోత్తరశత సహస్రనామకదంబము | 1-0-0 |
| తెనాలి రామలింగని వినోద కథలు | 0-4-0 |
| నేనేదొంగను 170 పేజీలు గ్లేసు | 0-8-0 |
| శమంతసేన | 0-4-0 |
| మరకతవల్లి, నవల చిన్నసైజా గ్లేసు | 0-10-0 |
| ,, కాలికోబయిండు | 0-14-0 |
| స్త్రీపురుష ప్రేమ రహస్యములు | 1-0-0 |
| భజనకీర్తనలు | 0-6-0 |
| గృహస్థాశ్రమ రహస్యములు | 1-8-0 |
| నాగడి కూతురు | 0-2-0 |
| రామాబాయి (బొంబాయిలో జరిగినకథ) | 0-6-0 |
| బట్టి విక్రమాదిత్యుని కథ | 2-0-0 |
| శ్రీభక్త విజయము | 0-8-0 |
| వినోద కథా కల్పవల్లి గ్లేసు కాలికో | 4-0-0 |
| సకల సర్వగుణ అదృష్ట దీపిక | 0-8-0 |
| పెద్దచ్చు వేమన పద్యములు | 2-0-0 |
| ,, గ్లేసు | 2-8-0 |
| సిద్ధమూలికా రహస్యము | 1-0-0 |
| నాబండ బ్రతుకు | 0-2-0 |
| మజిలీ కథలు | 1-0-0 |
| మొగముండ | 0-2-0 |
| హస్తశాస్త్రము 300 చిత్రములతో | 2-0-0 |
| పులిప్పాణి వయిద్య రహస్యము | 1-8-0 |
| శుష్కవేదాంతతమో భాస్కరము | 1-4-0 |
| మరణవేదన | 0-3-0 |
| మంత్రసాని శాస్త్రము | 1-0-0 |
| జన్మశాసనము సంతాన నిరోధము | 2-0-0 |
| చోర శోధకుడు (నవల) | 1-4-0 |
| సువర్ణకేసరి కృష్ణ సేన (నవల) | 1-0-0 |
| ప్రియ దర్శిని (నవల) | 1-4-0 |
| రత్నాబాయి ,, | 0-8-0 |
| కలియుగ దర్పణము (నాటకము) | 1-0-0 |
| మనోరమా విజయము ,, | 1-0-0 |
| ఆంధ్రవిజయము ,, | 1-0-0 |

# అమృతసంజీవి లేహ్యాము అయఃకాంత భస్మము.

**అనేకులు భుజించి వారివారి మేహరోగములను పోగొట్టుకొని దేహదార్ఢ్యముగలిగి ప్రవర్తించునది.**



హిందూదేశమునందు నానా రోగములచే దుఃఖించుచు అధైర్యము చెందిన మనుజులయొక్క వ్యాధులను నివర్తిచేసి ఆరోగ్యమును కలుగజేయుటకై యీ లేహ్య భస్మములను అనేక ద్రవ్య కర్చులతో తయారుచేసి బీదలు మొదలు ఘనవంతులు సహితము భుజించుటకు మా విలువగల ఔషధములను స్వల్పక్రయమునకు విక్రయించుచున్నాము. యీ లేహ్యభస్మములు స్వర్ణరజిత నవరత్న భస్మంబులచేతను, మకరధ్వజ శతస్ఫుట అభ్రక సింధూరములచేతను, అపూర్వ మూలికల చూర్ణంబులచేతను, కస్తూరిమిళితంబులగు పొడులచేతను చేయఁబడిన సిద్ధౌషధము. యీ ఔషధమును సేవించి ఆరోగ్యవంతులగుదురని దేవుని సదా ప్రార్థించుచున్నాము మా లేహ్య భస్మములు సంజీవినంటిది. ఈదివ్యౌషధము వృద్ధ కౌమారదశలయందు ఇంద్రియ నష్టముగలిగినను, ఇంద్రియము పలచనబడినను, దీనిని ఒకమండలము అనగా 48 రోజులు సేవించినచో ఆశ్చర్యము కలుగునట్లుగా శుక్లమునువృద్ధిపరచి యౌవనంవతులుగజేసి సకలసుఖముల ననుభవింప తగినశక్తి నిచ్చును, ఈలేహ్యభస్మములు లోహము, కాంతము, రాతినారభస్మము, అయస్సింధూరము, వంగభస్మం, కుంకుమపూవు, గోరోజనం, పచ్చకర్పూరం, బంగారు, అంబరు, బాదముపప్పు, ప్రత్తిపప్పు, సారపప్పు, పిస్తాపప్పు, అక్రోట్ పప్పు, శీల్‌కూజాపప్పు, దోసవిత్తులు గుమ్మడివిత్తులు, నీరుగొబ్బెవిత్తులు, ముల్లంగివిత్తులు, ఉత్తరేణివిత్తులు, పిల్లదుగువిత్తులు, సాలామిస్రి, సఫేత్ మిస్రి, భోజతాల్ మిస్రి, సురంజాల్, ఆవునెయ్యి, కొండతేనె, ఆవుపాలు మొదలగునవి అన్నియును చేరి శాస్త్రప్రకారము స్త్రీలు, పురుషులు సేవించుటకు వీలగునట్లు తయారుచేసి మిక్కిలి స్వల్పధరకు విక్రయించుచున్నాము. ఈ దివ్యౌషధమును 48 రోజులు సేవించునెడల యౌవనమునందు కేవల స్త్రీలోలురై యుండుటచేతను, దేహపటుత్వము సత్తువలేనివారై జీర్ణశక్తిలేక బలముడిగి జ్ఞాపకశక్తిలేక సంభోగవాంఛ బొత్తిగా లేనివారల దుఃఖమునుపోగొట్టి శుక్లమునువృద్ధిపరచి యౌవనవంతులుగ చేయుటయందు ప్రసిద్ధికెక్కినది.

ఈ ఔషధము నపుంసకత్వము, త్వరిత స్ఖలనము, స్వప్నస్ఖలనము, లింగముయొక్క అశక్తతనుపోగొట్టి నరములకు బలమిచ్చును, దేహమునకు తేజస్సు కలిగించును, ఈ లేహ్యభస్మములు ఉష్ణవాయువు, పార్శ్వవాయువు, పైత్యమైకం, నోటనీరూరుట, బసరుబడుట, తలత్రిప్పట, రొమ్మునొప్పి, కాళ్లుచేతులుపోట్లు, మేహకాక, మేహతెలుపు, దగ్గు, ముఖవాతము, బహుమూత్రం కామిల, కాళ్లుచేతులు అశక్తి మొదలైనవి నివర్తించి ధాతువునుగట్టిపరచి సౌఖ్యమును కలుగచేయును. ఈ ఔషధమును వ్యాధిగల వారే సేవింపవలెనని లేదు, మంచి సౌఖ్యముగలవారు కూడ సేవింపవచ్చును. వీటిచే సంపూర్ణధాతువృద్ధికలిగి సంభోగ సుఖములను అనుభవించుటయందు చెప్పనలవికాని ఆనందమును పొందించును.

ఈ ఔషధము శుక్లస్రావము, సోమరితనం, మందబుద్ధి, అశక్తి, చిరకాలముగనుండు క్షీణ, నొప్పులు, సుఖసంకటములు నివర్తియై శరీరమునకు బలమును, ఆరోగ్యమును, దీర్ఘాలోచన ఇంద్రియపుష్టి, వాక్చాతుర్యము, ముఖవర్చస్సు కలిగించును.

ఈ కాలమునందు పురుషులు స్త్రీలు యౌవనకాలములో మితిమీరిన ప్రపంచసుఖములలో మునిగి వ్యాధులవల్ల అనేకమంది సంతానహీనులగుచున్నారు. అట్టివారలు మా లేహ్యభస్మములను సేవించిన చీమువంటి ద్రవమునుబట్టి సమస్తమైన అంటువ్యాధులనుఖండించి సంతానమునువడసి సంతోషించుచుందురు.

48 రోజులు 1-మండలమునకువచ్చు అమృత సంజీవిలేహ్యము అయఃకాంతభస్మము.

వి. పి. చార్జితో సహా వెల **4-0-0**

24 రోజులు ½ మండలమునకువచ్చు అమృత సంజీవిలేహ్యము అయఃకాంత భస్మము

వి. పి. చార్జితో సహా వెల **2-2-0**

**విలాసము.—లేహ్యం డిపో, నెం. 44, నంబులైయర్ వీధి, సౌకారుపేట, మదరాసు.**

త్వరపడుడు! చందాదారులుగండు!!

# ద్వితీయవత్సర విజయారంభము.

# ఆనందబోధిని.

నవరస శోభితమగు మాసపత్రిక

ఆనందబోధిని మాసపత్రిక ఆనందమయమగు

| | |
|---|---|
| కథలకు | పద్యములకు |
| వ్యాసములకు | హాస్యమునకు |
| రూపకములకు | చిత్రములకు |
| వేదాంతమునకు | రాజకీయాభిప్రాయములకు |

ఖ్యాతిగన్న ఆంధ్ర సారస్వత కల్పవృక్షము.

వేలకొలది గృహముల కానందము నిచ్చుచున్న యీపత్రిక మీరేల చదివి ఆనందింపరు? నేడే చందాదారులు కాగోరెదము.

సంవత్సర చందా ౧ రూపాయి మాత్రమె.

మేనేజర్:—

ఆనందబోధిని కార్యాలయము,

పోస్టు బాక్సు నం. 167, సౌకార్పేట,

మదరాసు.

PRINTED & PUBLISHED BY N. MUNISAWMI MUDALIAR,
AT THE "ANANDA BODHINI" POWER PRESS,
NO. 6, LAWYER CHINNATAMBI MUDALI STREET, SOWCARPET, MADRAS.